بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 6

సంచిక 01

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**07 జనవరి 2021, 22 జమాది ఉల్ అవ్వల్ 1442, 07 సులహ్ 1400.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

مَنۡ کَانَ یُرِیۡدُ ثَوَابَ الدُّنۡیَا
فَعِنۡدَ اللّٰہِ ثَوَابُ الدُّنۡیَا وَالۡاٰخِرَۃِ ؕ
وَکَانَ اللّٰہُ سَمِیۡعًۢا بَصِیۡرًا ۝

అనువాదం: ఐహిక ప్రపంచ ఫలమును కోరువారికి అల్లాహ్ వద్ద ఐహిక, పార లౌకిక ఫలములున్నవి (అని జ్ఞాపక ముంచు కోవలెయును) అల్లాహ్ సర్వ శ్రావణ సమర్థుడు, సర్వ సాక్షి.
(నిసా: 135).

అంతర్గత పరిశుభ్రతను కోరుకొను వారు బహిర్గత పరిశుభ్రతను పాటించవలెను. ఎందుకనగా ఒక శక్తి ప్రభావం మరొక శక్తిపై, ఒక అంచు మరొక అంచుపై ప్రభావం చూపుతుంది.
**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

నేటి పరిశోధనలలో తావూన్ జబ్బుకు కారణం ఒక కీటకం లేదా అతిచిన్న కణము అని నిర్ధారించబడింది. ఈ పరిశోదనలను నేను కూడ అభినందిస్తున్నాను. ఎందుకనగా వీటి ద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవము మరియు ఇస్లాం సత్యత నిరూపించబడుతుంది. హదీస్ షరీఫ్‌లో తావూన్ జబ్బును గూర్చి ప్రస్తావించిన చోట నఘఫ్ نَغَفۡ అనే పేరును పొందుపర్చడం జరిగింది. పైగా మేక మరియు ఒంటె ముక్కులలో నుండి వచ్చె కీటకంను نَغَفۡ అంటారు. దాని ద్వారా వ్యాపించు జబ్బునే తావూన్ అని పిలుస్తున్నారు. నేటి పరిశోధనలపై చాలా గర్విస్తుంటారు. కాని ఎవరైతే పరిశుద్ధులైన ఇస్లాం స్థాపకుల గ్రంథమును పరిస్తారో 1300ల సంవత్సరాల పూర్వమే వారి పవిత్రమైన పెదవుల ద్వారా ఈ విషయాలు వెలువడినట్లు గ్రహించినచో, వారికి ఎంతో మాధుర్యము, సారస్యం లభించును. పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ ఆ జబ్బుకు కారణం కీటకమే అని తెలుపడం జరిగింది. కావున నూతన పరిశోధనలపై గర్వించే ఓ ప్రజలారా! దేవుని విషయంలో కూడ కొంత న్యాయబద్ధముగా వ్యవహరించండి. 1300ల సంవత్సరాలు పరిశోధనలు, పరిశీలనలు, కృషికి ఫలితమైన ఈ సత్యాలను పూర్వం నుండే కల్గిఉన్నటు వంటి ధర్మము మానవుని కల్పితమా? మీరే చెప్పండి. ఇవి పవిత్ర ఖుర్ఆన్ మరియు మా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి వాక్యపు అద్భుతాలు. చూడండి గుండెను ఖల్బ్ అనే అంటారు మరియు పరిభ్రమింపజేసే దానిని కూడ ఖల్బ్‌యే అంటారు.

గుండెలో రక్తం ప్రవహిస్తూ ఉంటుంది. నేటి పరిశోధనలు కూడ చాలా కాలం శ్రమించి, ఆలోచించి, మేథోమథనం చేసి గుండెలో రక్తం ప్రవహిస్తుందని తెల్చిచెప్పారు. కాని ఇస్లాం చాలా కాలం పూర్వమే గుండెకు ఖల్బ్ అని నామకరణం చేసి ఈ సత్యాన్ని పొందుపర్చినది భద్రపర్చినది.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 236-237, ప్రచురణ ఖాదియాన్ 2018).

ఇది ఎంతటి సాధారణమైన, మధురమైన ఆధారమో చూడండి. ఒక నిర్జీవుడిని ప్రాణుడిగా మార్చవలసి అవసరం దేవునికి ఎందుకు వచ్చింది?. ఇందుకు ఒక ప్రత్యేక కారణమే లేనిచో ఉదా॥నకు ఎలాంటి కారణమే లేదనుకున్నచో ఒక వ్యక్తిని వివేకం విజ్ఞతతో పుట్టించి చంపవలసిన అవసరం ఏమున్నది?.

سورۃ البقرہ آیت 29 کَیۡفَ تَکۡفُرُوۡنَ
بِاللّٰہِ وَکُنۡتُمۡ اَمۡوَاتًا فَاَحۡیَاکُمۡ ۚ ثُمَّ
یُمِیۡتُکُمۡ ثُمَّ یُحۡیِیۡکُمۡ ثُمَّ اِلَیۡہِ تُرۡجَعُوۡنَ

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు ఈ సూక్తిని విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు:

ఏ దేవుడైతే మిమ్ములను నిర్జీవ స్థితిలో నుండి ప్రాణ స్థితికి తీసుకవచ్చాడో అతడే మీకు ప్రాణం పోసిన తరువాత మరల మీకు మరణంను ప్రసాదించును. అలాంటి దేవుని విషయంలో మీకు మరణంను ప్రసాదించిన తరువాత మరల జీవితాన్ని ప్రసాదించడని అతని గూర్చి ఆలోచించడం విజ్ఞతకు వ్యతిరేకము. ఒకవేళ మరల జీవితం లభించనున్నచో అట్టి జీవితంను మానవుడు పొందుటకు మార్గదర్శకం చేయుటకు ఎవరో ఒకరు ఆ దేవుని వైపు నుండి తప్పకుండా అవతరించవలసి యున్నది అని ఈ సూక్తిలో తెలుపడం జరిగింది.

ఇది ఎంతటి సాధారణమైన, మధురమైన ఆధారమో చూడండి. ఒక నిర్జీవుడిని ప్రాణుడిగా మార్చవలసి అవసరం దేవునికి ఎందుకు వచ్చింది?. ఇందుకు ఒక ప్రత్యేక కారణమే లేనిచో ఉదా॥నకు ఎలాంటి కారణమే లేదనుకున్నచో ఒక వ్యక్తిని వివేకం విజ్ఞతతో పుట్టించి చంపవలసిన అవసరం ఏమున్నది?. (10వ పేజిలో చదవండి).

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆల అద్భుతాలు:**

(933) హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు తాలా అన్హు ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఒకసారి కరువు వచ్చింది. ఆ కరువు సమయంలోని ఒక జుమాలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జుమా ప్రసంగం చేయుచుండగా, ఒక గ్రామీణుడు నిలబడి ఓ రసూలుల్లాహ్! జంతువులు మరణిస్తున్నాయి, భార్య పిల్లలు ఆకలితో అలమటిస్తున్నారు, మీరు మా కోసం అల్లాహ్ తాలాతో దుఆ చేయండి అని విన్నవించుకున్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ రెండు చేతులను పైకి ఎత్తి దుఆ చేయసాగారు. అప్పటి పరిస్థితి ఎలా ఉన్నదనగా ఆకాశంలో ఎక్కడ కూడ చిన్న పాటి మబ్బులు లేకుండెను. కాని ఎవరి చేతిలో నా ప్రాణాలు ఉన్నవో అట్టి దేవుని ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చేతులను దుఆల నుండి క్రిందికి దించిన మరుక్షణమే మబ్బులు పర్వతాల వలే పరుగెత్తుకుంటూ రావడం కనిపించాయి. ఆపై వర్షపు ఒక చుక్క రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గడ్డంపై పడిన తరువాత హుజూర్ (స) మెంబర్‌పై నుండి క్రింది దిగారు. మొత్తానికి ఆ రోజు జోరుగా వర్షం కురిసింది, మరుసటి రోజు వర్షం కురిసింది, ఆ తరువాత రోజు కూడ జోరుగా వర్షం కురిసింది, అలా మరుసటి జుమా వరకు కురుస్తూనే ఉన్నది. మరల కథకుడు ఇలా తెలిపారు: మరల ఆ గ్రామీణుడు లేదా మరోక వ్యక్తి లేచి నిలబడి ఓ రసూలుల్లాహ్ ! మా భవనాలు కూలిపోతున్నాయి, జంతువులు నీటిలో మునిగిపోతున్నాయి. మీరు మాకోసం అల్లాహ్ తో దుఆ చేయగలరు అని విన్నవించుకున్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల తమ చేతులను ఎత్తి " ఓ అల్లాహ్! మా చుట్టు ప్రక్కల వర్షింపజేయుము, మాపై కాదు." అని దుఆ చేశారు. హుజూర్ (స) తమ చేతులతో ఏ మబ్బు వైపు సైగ చేసినను ఆ మబ్బు వర్షించెది, ఫలితముగా మదీనా ఒక చెరువులాగా మారిపోయింది. ఖినాఅత్ అనే వాగు సుమారు ఒక నెల వరకు ప్రవహిస్తూనే ఉన్నది. ఎటువైపు నుండి ఎవరు వచ్చిన కూడ అధిక వర్షంను గూర్చియే చర్చించేవారు. (బుఖారి)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

### పశ్చాత్తాపమునకు మూడు నిబంధనలు:-

పశ్చాత్తాపము వాస్తవానికి సద్గుణాల సాధనకు ముఖ్య కారకం మరియు తోడ్పడు వస్తువు లాంటిది. మానవున్ని ఇది పరిపూర్ణుడిని చేస్తుంది. అనగా ఏ వ్యక్తి అయినా తన దుర్గుణాలను వీడాలని భావించినచో అతడు స్వఛ్ఛమైన మనస్సుతో, సంకల్ప సిద్ధితో పశ్చాత్తాపము చేయడం అనివార్య మవుతుంది. కావున ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, పశ్చాత్తాపమునకు మూడు నిబంధనలు గలవు. ఈ నిబంధనలను పూర్తి చేయకుండా తౌబతున్నసూహ్ అనబడే స్వఛ్ఛమైన పశ్చాత్తాపము పోందలేరు.

ఆ మూడు నిబంధనలలో మొదటి నిబంధన ఇలా గలదు. దీనినే అరబి భాషలో ఇఖ్లాహ్ అంటారు. అనగా దుర్మార్గములను ప్రోత్సహించునట్టి దుర్గుణాలను వదిలివేయడం. వాస్తవమేమనగా, ఆలోచనలు అధిక ప్రభావంను చూపుతాయి. ఎందుకనగా ఏ పనినైన ప్రారంభించుటకు ముందు ఒక ఊహజనిక చిత్రము ఊహించుకోవడం జరుగుతుంది. కావున పశ్చాత్తాపము కొరకు మొదటి నిబంధన దుర్మార్గములను ప్రోత్సహించునట్టి దుర్గుణాలను వదిలి వేయడమే అవుతుంది. ఉదా॥ ఒక వ్యక్తికి ఒక మహిళతో అక్రమ సంబంధము ఉన్నచో అట్టి సంబంధము నుండి పశ్చాత్తాపము చేసుకొనుటకు ముందు ఆ మహిళను అందహీనముగా తప్పక ఊహించుకోవలెను. ఆవే చెడు లక్షణాలన్నింటిని మనస్సులో గుర్తుచేసుకోవాలి. ఇలా ఎందుకు చేయాలనగా, నేను ఇంతకు ముందు తెల్పినట్లుగా ఊహజనిక ప్రభావం చాలా బలంగా ఉంటుంది. ఊహజనికత వలన మానవులను కోతులు, పందుల రూపంలో చూడగల సామర్థ్యంను సూఫీలు కల్గి ఉంటారని నేను సూఫీల ప్రస్తావనలో చదివాను. మొత్తానికి ప్రతి వ్యక్తి తాను ఊహించుకున్న విధముగానే పరివర్తనం చెందుతాడు. కావున దుర్మార్గ స్వభావాలకు కారణమగునట్టి ఆలోచనలు రాకుండా పూర్తిగా చూసుకోవాలి. ఇదే మొదటి నిబంధన.

రెండవ నిబంధన విచారణ: అనగా అవమానమును, సిగ్గును వ్యక్త పర్చడం. మానవునిలో ఉన్నటువంటి వివేకత అతడు ఏదేని చెడు పని తలపెట్టినప్పుడు అది చెడు అని తప్పక హెచ్చరిస్తుంది. కాని దుర్మార్గుడైన మానవుడు దాని హెచ్చరికలను పట్టించుకోడు. అందుకే తప్పుడుపని లేదా పాపపు పని చేసినప్పుడు సిగ్గును వ్యక్త పరుస్తూ అవమానముగా భావించవలెను. ఆపై ఈ ఆనందములన్నియు తాత్కాలికమైనవే అని, కొన్ని రోజులకే పరిమితమైనవని గుర్తుంచుకోవలెను. పైగా ఇలాంటి పనులలో ప్రతి సారి వాటి మాధుర్యంలో తగ్గుదల ఏర్పడుతుంది. చివరికి వృద్ధాప్యంలోకి చేరుకున్న తరువాత శక్తి, సామర్థ్యాలన్ని బలహీనమైనప్పుడు ఆ ప్రాపంచిక అభిరుచులన్నింటిని వీడవలసి ఉంటుంది. ఈ ప్రపంచములోనే వాటిని వీడవలసి వచ్చినచో వాటిని ద్వారా మనం సాధించినది ఏమిటి?. కావున వీటి నుండి పశ్చాత్తాపము చేయువారు అదృష్టవంతులు. వారు మొదట దుర్మార్గములను ప్రోత్సహించు దుర్గుణ ఆలోచనలు వీడనాడుదురు. ఆపై వారిలో నుండి ఇలాంటి మలినము, అపవిత్రత దూరమైనప్పుడు వారు గతంలో చేసిన పాపములు, తప్పిదముల పట్ల విచారంమును వ్యక్తపరుస్తూ, పశ్చాత్తాపము చెందుదురు.

మూడవ నిబంధన గట్టి సంకల్పం: అనగా ఇకపై ఇలాంటి తప్పిదాలను చేయనని తదుపరి కొరకు గట్టి సంకల్పం చేసుకోవడం. ఆపై అతడు తన సంకల్పముపై పటిష్టముగా ఉన్నచో అల్లాహ్ తాలా అతనికి స్వఛ్ఛమైన పశ్చాత్తాపమును అనుగ్రహిస్తాడు. చివరికి అతనిలో ఉన్నటువంటి చెడు తత్వాలన్ని అతని నుండి దూరమై సద్గుణాలు, ప్రశంసనీయమైన కార్యక్రమాలు వాటి చోటులో స్థిరపడుతాయి. దీనినే గుణగణాలపై విజయమును సాధించడం అంటారు. ఇందుకు శక్తి సామర్థ్యములను ప్రసాధించడం అల్లాహ్ తాలా ఆధినంలలో గలదు. ఎందుకనగా సర్వ శక్తి సామర్థ్యములన్నింటికి అతడే అధికారి. ఈ విషయమునే ఇలా తెలిపాడు. ఇన్నల్ ఖువ్వత లిల్లాహి జమీఅన్ (బఖ్రాహ్: 166)

శక్తి సామర్థ్యములన్నియు అల్లాహ్‌కే చెందును. మానవుడు కేవలం బలహీన సృష్టి, బలహీన స్వభావికుడు. ఖులిఖల్ ఇన్‌సాను జఈఫా (నిసా: 29) అందుకు వాస్తవం. కావున దేవుని నుండి శక్తి సామర్థ్యములను పొందడం కొరకు పై మూడు నిబంధనలను పూర్తి స్థాయిలో, నిర్లక్ష్యంను, అలసత్వంను వీడి, ఎల్లప్పుడు ఎమరుపాటుగా ఉంటూ అల్లాహ్ తాలాతో దుఆ చేయవలెను. ఫలితముగా అల్లాహ్ తాలా గుణగణాలను పరివర్తనం చేయును. (మల్పూజాత్)

మనము యున్నటువంటి కాలములో ప్రదర్శన, ఆత్మ, వాస్తవము నుండి దూరము, నీతి, నిజాయితి లేమితనము, సత్యము, సద్గుణముల పవిత్రత నుండి దూరము, ఆశ, లోభితనము, ప్రాపంచికమును అతిగా కోరుట వంటివి హ్రజత్ ఈసా అలైహిస్సలాం కాలములో యూదులలో వ్యాపించినట్లే వ్యాపించినవి. ఆ కాలములో యూదులు నిజమైన సత్కార్యముతో పూర్తిగా దూరమైనట్లే, ఆచారములు, అలవాట్లను సత్కార్యములుగా భావించేవారు. అంతే గాక నీతి, నిజాయితి, అంతర్గత పరిశుభ్రత, న్యాయము పూర్తిగా వారిలో కనుమరుగయ్యేను. నిజమైన సానుభూతి, స్వచ్ఛమైన కరుణ నామమాత్రముగా కూడ లేకుండెను. వివిధ వస్తువులను ఆరాధించుట నిజమైన ఆరాధకుని స్థానము పొందెను. ఈ దుష్టత్వములన్నియు నేటి కాలములో బహిర్గతమైనవి. ధర్మబద్ధ వస్తువులను కృతజ్ఞత, విధేయతతో వినియోగించరు. నిషేధమును చేయుటలో ఎలాంటి ద్వేషము, అసహ్యత మిగలలేదు. అల్లాహ్ తఆలా గొప్ప ఆజ్ఞలను సాకులతో విస్మరింతురు. మన అధిక విద్యావంతులు కూడ అప్పటి విద్యావంతులు, బోధకుల కంటే తక్కువేమి కాదు. దోమలు వడబోయుదురు, ఒంటెలను మ్రింగెదరు. ఆకాశ రాజరికమును ప్రజల ముందు మూసివేయుదురు. తాము స్వయముగా అందులోకి వెళ్లరు, వెళ్లేవారిని పోనివ్వరు. సుదీర్ఘమైన నమాజులు చదివెదరు కాని హృదయములో ఆ నిజమైన పోషకుని ప్రేమ యుండదు. వేదికలపై కూర్చొని విలపించుచు ఉపన్యాసములు చేయుదురు. కాని అంతర్గత పనులు మరో విధముగా యుండును. వారి కనులు విచిత్రమైనవి. హృదయ పీడనము, మోసపూరిత పనుల సంకల్పము యున్నను రోధించు నైపుణ్యత గలవి. వారి నాలుకలు విచిత్రమైనవి. పూర్తిగా అపరిచితులైనను మిత్రుత్వ నినాదము చేయును. ఇదే విధముగా యూదులలోని అలవాట్లు నలువైపుల వ్యాపించుచున్నవి. ధర్మబద్ధత, దైవభీతిలో చాలా తేడా ఏర్పడినది. విశ్వాస బలహీనత దైవ ప్రేమను చల్లార్చెను. ఇహలోక ప్రేమలో ప్రజలు నలిగి పోవుచున్నారు. ఇటులనే జరగవలసి యుండెను. ఎందుకనగా హ్రజత్ ఆలీ సయ్యద్నా వ మౌలానా సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు భవిష్యవాణి చేసిరి. “ఈ సమాజముపై ఒక కాలము వచ్చును. వారు పూర్తిగా యూదులను పోల్చియుందురు. యూదులు చేసిన పనులన్నిటిని వీరు చేయుదురు. తుదకు యూదులు ఎలుక రంధ్రములో ప్రవేశించినచో వీరు కూడ ప్రవేశింతురు. అప్పుడు పారశీయులలో నుండి ఒకరు విశ్వాస బోధన చేయుటకు జన్మించును. విశ్వాసము ఆకాశమునకు చేరినను దానిని వారు అక్కడి నుండి పొందెదరు.” ఇది ఆం‌హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి. దీని వాస్తవమును దైవవాణి నాకు తెలిపెను. విస్తారముగా దీని విశ్లేషణను నాకు తెలిపెను. హ్రజత్ మసీహ్ ఇబ్నె మర్యమ్ కూడ వాస్తవానికి విశ్వాస బోధన ఇచ్చేవారు. హ్రజత్ మూసా (అ) తర్వాత 14 వందలసం॥లకు వారు అవతరించిరి యుండిరి. ఆ కాలములో యూదుల విశ్వాస స్థితి చాలా బలహీనమయ్యేను. విశ్వాస బలహీనత వలన వారు అన్ని దుష్టత్వములలో చిక్కుకొన్నారుత.

# జుమా ప్రసంగము

ఈ రోజు ముందుగా ప్రస్తావించబడుచున్న బద్రీ అనుచరుని పేరు హజ్రత్ ఔఫ్ బిన్ హారిస్ బిన్ రిఫాఅ అన్సారి రజి. వివిధ కథనాలలో ఈ అనుచరుని పేరు ఔఫ్ బిన్ అఫ్రా, ఔఫ్ బిన్ హారిస్ అని పేర్కొన బడింది.

అఫ్రా వారి తల్లి పేరు, వీరు అన్సార్ తెగకు చెందిన బనూ నజ్జార్ వంశానికి చెందిన వారు. హజ్రత్ ముఆజ్ రజి, హజ్రత్ ముఅవ్విజ్‌రజిలు హజ్రత్ ఔఫ్‌కు సోదరులు. అందరి కంటే ముందుగా మక్కా చేరుకొని బైఅత్ చేసిన ఆరుగురు ప్రముఖ అన్సార్‌లలో హజ్రత్ ఔఫ్ రజి కూడ ఒకరు. తరువాత కాలంలో వారు బైఅత్ అక్బాలో కూడ పాల్గొన్నారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేసి మదీనాకు వచ్చిన తొలి రోజులలో మస్జిద్-ఏ- నబ్వీ మరియు హుజూర్ (స) నివాస గృహముల నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు హుజూర్ (స) హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి గారి ఇంట్లోనే బస చేశారు.

నేటితో బద్రి అనుచరుల ప్రస్తావన ముగిసినది. కాని ఇకముందు నలుగురు ఖలీఫాల ప్రస్తావన చేయుదును. ఇన్ షా అల్లాహ్. గతములో సంక్షిప్తంగా కొందరి ప్రస్తావన జరిగినది. ఇప్పుడు వివరంగా తెలుపుతాను. ఇంకా కొందరి అనుచరుల ప్రస్తావన చాలా సంక్షిప్తంగా చేయబడెను. వారి గురించి సైతం మరికొంత సమాచారము లభించినచో ప్రస్తావింతును. మొత్తం రచించినప్పుడు ఆ భాగములో ఆయా అనుచరులతో కలిపి వేయబడును. అయినను అటువంటి అనుచరులు చాలా తక్కువగానే వున్నారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 20 నవంబర్ 2020, (20 నబువ్వత్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ . اَلرَّحْمٰنِ الرَّحِيمِ . مٰلِكِ يَوْمِ الدِّينِ .
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ .
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ .

ఈ రోజు ముందుగా ప్రస్తావించబడుచున్న బద్రీ అనుచరుని పేరు హజ్రత్ ఔఫ్ బిన్ హారిస్ బిన్ రిఫాఅ అన్సారి రజి. వివిధ కథనాలలో ఈ అనుచరుని పేరు ఔఫ్ బిన్ అఫ్రా, ఔఫ్ బిన్ హారిస్ అని పేర్కొన బడింది. అఫ్రా వారి తల్లి పేరు, వీరు అన్సార్ తెగకు చెందిన బనూ నజ్జార్ వంశానికి చెందిన వారు. హజ్రత్ ముఆజ్ రజి, హజ్రత్ ముఅవ్విజ్‌రజిలు హజ్రత్ ఔఫ్‌కు సోదరులు. అందరి కంటే ముందుగా మక్కా చేరుకొని బైఅత్ చేసిన ఆరుగురు ప్రముఖ అన్సార్‌లలో హజ్రత్ ఔఫ్ రజి కూడ ఒకరు. తరువాత కాలంలో వారు బైఅత్ అక్బాలో కూడ పాల్గొన్నారు. వీరు ఇస్లాంను స్వీకరించిన తరువాత హజ్రత్ సఅద్ బిన్ జుర్రారహ్ రజి, హజ్రత్ ఉమ్మార బిన్ హజ్మ్‌లతో కలసి బనూ మాలిక్ బిన్ నజ్జార్ తెగకు చెందిన విగ్రహాలను పగలగొట్టారు. బదర్ యుద్ధం రోజున ఒక వైపు యుద్ధం ప్రారంభమవుచుండగా మరోవైపు హజ్రత్ ఔఫ్ బిన్ అఫ్రా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో " ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! అల్లాహ్ తాలా ఏ విషయంలో తన దాసుని పట్ల అధిక హర్షంను వ్యక్తం చేస్తాడు " అని ప్రశ్నించెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం " దాసుని చేతులు యుద్ధంలో నిమగ్నమై ఉన్నప్పుడు, కవచం లేకుండా నిర్భయముగా పోరాడుచున్నప్పుడు " అని సమాధానం ఇచ్చారు. అనగా యుద్ధ మైదానంలో నిర్భయముగా పోరాడవలెను. ఆ సమాధానం వినగానే హజ్రత్ ఔఫ్ బిన్ అఫ్రా రజి తమ కవచాన్ని క్రింద పడవేసి ముందుకు దూసుకెళ్ళి వీరోచితముగా పోరాడుతూ వీరమరణంను పొందారు. బదర్ యుద్ధంలో హజ్రత్ ఔఫ్ బిన్ హారిస్ రజి మరియు వీరి సోదరుడు హజ్రత్ ముఅవ్విజ్‌రజిలను అబూ జహల్ హతమార్చెను. ఫలితముగా వారు అమరులైనారు. హదీస్ మరియు జీవిత చారిత్రక గ్రంథాలలో అబూ జహల్ పై దాడి చేసిన అనుచరుల పేర్లలో హజ్రత్ ఔఫ్ బిన్ అఫ్రా రజి పేరు కూడ వస్తుంది. గతంలో కూడ ఈ విషయంపై ప్రస్తావించడం జరిగింది. సునన్ అబూ దావూద్‌లో " దాడి చేసిన అనుచరుని పేరు ఔఫ్ బిన్ హారిస్ రజి అని" పేర్కొనడం జరిగింది. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 373-375, 370, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్, 1990)(అల్ అసాబ సంపుటి 4, పుట 614-615, ప్రచురణ దారుల్ కకుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)(అల్ ఇస్తియాబ్ సంపుటి 3, పుట 1225-1226, ప్రచురణ దారుల్ జీల్ బెహ్‌రూత్ 1992)(సహి బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ ఫజల్ మన్ షహదన్ బదర్‌హదీస్ 3988) ( సహి బుఖారి కితాబుల్ ఫర్జుల్ ఖమ్స్, బాబ్ మన్ లంయఖ్‌మిసుల్ అస్‌లాబ్ ... హదీస్ 3141)(సహి బుఖారి కితాబుల్ ముఘాజి, బాబ్ ఖతలు అబు జహల్ హదీస్ 3963) ( సునన్ అబీ దావూద్, కితాబుల్ జిహాద్, బాబ్ ఫిల్ అసీర్, యూసిఖ్ హదీస్ 2680).

సాధారణముగా ఈ రెండు పేర్లు ఈ అనుచరునివే అని చెప్పుకోవడం జరుగు తుంది. మొత్తానికి ఈ అనుచరుడు కూడ అబూజహల్‌పై దాడి చేసారు, ఆపై బదర్ యుద్ధంలో అమరులైనారు.

ప్రస్తావించబడుచున్న మరో అనుచరుని పేరు హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి . హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి అసలు పేరు హజ్రత్ ఖాలిద్ రజి. వారి తండ్రి పేరు జైద్ బిన్ కులైబ్. (ఉసదుల్ ఘాబా సంపుటి 6, పుట 22, హజ్రత్ అబూ అయ్యూబుల్ అన్సారి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

వీరు రజి వీరి స్వీయ నామముతో మరియు వీరి కుమారుడి పేరు రెండిటితో ప్రఖ్యాతి గాంచారు. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి గారు అన్సార్ వర్గానికి చెందిన ఖజ్‌రజ్ శాఖలోని బనూ నజ్జార్ కుటుంబానికి చెందినవారు. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి గారికి బైఅత్-ఏ-అక్బా సానియా సందర్భములో డెబ్బై మంది అన్సార్‌లతో కలసి బైఅత్ చేయు అదృష్టం లభించింది. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి గారి తల్లి పేరు హిందా బిన్త్ సయీద్ కాగా, మరి కొన్ని కథనాలలో జహ్‌రా బిన్త్ సఅద్ అని పేర్కొనబడింది. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి గారి భార్య పేరు హజ్రత్ ఉమ్మే హసన్ బిన్త్ జైద్. వీరికి అబ్దుర్రహ్మాన్ అనబడే ఒక కుమారుడు జన్మించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి మరియు హజ్రత్ ముస్‌అబ్ బిన్ ఉమైర్ రజి గార్ల మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు. (అల్ అసాబ సంపుటి 2, పుట 200, హజ్రత్ ఖాలిద్ బిన్ జైద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)(అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 368-369, హజ్రత్ అబూ అయ్యూబ్ రజి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేసి మదీనాకు వచ్చిన తొలి రోజులలో మస్జిద్-ఏ- నబ్వీ మరియు హుజూర్ (స) నివాస గృహముల నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు హుజూర్ (స) హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి గారి ఇంట్లోనే బస చేశారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 6, పుట 23, హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990).

సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో బస చేసిన విషయమును హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజిగారు ఈ విధముగా వ్రాసారు: "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ నజ్జార్ తెగవారి వద్దకు చేరుకున్న తరువాత ఎవరి గృహములో ఆతిథ్యం పుచ్చుకోవాలి అనే విషయం సంశయముగా మారింది. ఆ వర్గానికి చెందిన

ప్రతి కుటుంబికులు తమకే అ గౌరవం దక్కాలని అవకాశం కొరకు ఎదురు చూడసాగారు. కొందరు ఏకంగా హుజూర్ (స) పై ఉన్నటు వంటి అభిమానం వలన హుజూర్ (స) ఒంటె ముక్కు త్రాడును కూడ పట్టుకునేవారు. వారి అభిమానంను చూసి హుజూర్ (స) " నా ఒంటెను స్వతంత్రముగా వదిలి వేయండి, ఈరోజు అది దైవాకాంక్ష మేరకు నడుచుకొనును" అని తెలిపారు. అనగా దేవుడు కోరుకున్న వారి ఇంటి ముందు ఆ ఒంటె కూర్చొనును. మరల ఇలా తెలుపబడెను. హుజూర్ (స) కూడ ఒంటె ముక్కు త్రాడును వదిలివేశారు. ఫలితముగా ఒంటె కొద్ది దూరం అడుగులో అడుగులు వేసుకుంటూ ముందుకు సాగింది. ఆపై మస్జిద్-ఏ- నబ్వీ మరియు హుజూర్ (స) గృహాలు నిర్మించబడినటు వంటి ప్రదేశానికి వెళ్ళి అక్కడ కూర్చున్నది. ఆ సమయంలో ఆ ప్రాంతం ఇద్దరు అనాథ పిల్లలది. ఆ తరువాత ఆ ఒంటే వెంటనే అక్కడి నుండి లేచి మరి కొంత దూరం ముందుకు వెళ్ళి మరల ఆ ప్రాంతానికే తిరిగి వచ్చి మళ్ళి అక్కడే కూర్చున్నది. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హాజా ఇన్షా అల్లాహుల్ మన్జిలు అనగా మా నివాసానికి ఈ ప్రాంతమే అనువైనదిగా అల్లాహ్ తాలా భావించాడు అని తెలిపారు. ఆ తరువాత హుజూర్ (స) దుఆ చేస్తూ, ఒంటెపై నుండి క్రిందికి దిగి వచ్చారు. ఆపై "ఈ ప్రాంతానికి ముసల్మానుల ఇళ్ళలో ఎవరి ఇళ్ళు దగ్గరగా ఉంటుంది" అని అడిగి తెలుసుకున్నారు. అందుకు అబూ అయ్యూబ్ అన్సారి రజి వెంటనే ముందుకు వచ్చి " ఓ రసూలుల్లాహ్! నా ఇళ్ళు దగ్గరగా ఉన్నది, అదే మా ఇంటి గుమ్మం, మీరు మా ఇంటికి రండి " అని స్వాగతించారు. అందుకు హుజూర్ (స) " మంచిది, మీరు ముందుగా వెళ్ళి మా కోసం ఏర్పాట్లు చేయండి" అని తెలిపారు.

అబూ అయ్యూబ్ అన్సారి రజి వెంటనే తమ ఇంటికి వెళ్ళి హుజూర్ (స) కొరకు ప్రత్యేక నివాస ఏర్పాట్లు చేసి తిరిగి వచ్చారు. అలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో కలసి వారి ఇంట్లోకి బస చేయుటకు వెళ్ళారు. వారిది రెండంతస్తుల భవనం. అబూ అయ్యూబ్ అన్సారి రజి హుజూర్ (స)తో మీరు పై అంతస్తులో బస చేయగలరని విన్నవించుకోగా, హుజూర్ (స) మాత్రం తమను కలుసుకొనుటకు వచ్చువారికి సౌలభ్యముగా ఉండాలనే ఉద్దేశంతో క్రింది అంతస్తులోనే ఉండడం ఉత్తమమని భావించి, అలా క్రింది అంతస్తులోనే ఉండిపోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం క్రింది అంతస్తులో ఉండగా, తాము స్వయముగా పై అంతస్తులో ఉన్నామనే ఆలోచనల వలన హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి మరియు వారి భార్యకు రాత్రియంతయు నిద్ర పట్టలేదు. ఇదియే గాకుండా రాత్రి వేళ అనుకోకుండా పై అంతస్తులో ఉన్న టు వంటి ఒక నీళ్ళ తొట్టికి చిల్లి పడడం వలన నీళ్ళు కారిపోసాగాయి. ఆ నీటి చుక్కలు ఎక్కడ క్రింది అంతస్తులో ఉన్న హుజూర్ (స) పై పడుతాయో అనే భయంతో వారు తమ ఒక దుప్పటిని ఆ నీటిపై వేసి నీటిని ఇంకిపోయేలా చేశారు. దాని కారణముగా కూడ వారు రాత్రియంతయు నిద్రపోలేదు. ఉదయం కాగానే వారు ఎంతో వినమ్రతతో హుజూర్ (స) సన్నిధికి చేరుకొని హుజూర్ (స)ను పై అంతస్తులో ఉండాలని అభ్యర్థించారు. ముందుగా హుజూర్ (స) వారి అభ్యర్థనను తిరస్కరించినప్పటికి వారు పదే పదే అభ్యర్థించడం చూసి చివరికి పై అంతస్తులో బస చేయుటకు అంగీకరించారు. అలా హుజూర్ (స) వారి గృహములో ఏడు నెలల వరకు ఇబ్నే ఇస్హాఖ్ కథనము మేరకు హిజ్రి రెండవ సంవత్సరము సఫర్ నెల వరకు బస చేశారు. అనగా మస్జిద్-ఏ-నబ్వీ మరియు హుజూర్ (స) గృహాల నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు అక్కడే అనగా హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి గృహములో నివాసమున్నారు. అబూ అయ్యూబ్ అన్సారి రజి భోజనం ముందుగా హుజూర్ (స) కు పంపేవారు, హుజూర్ (స) భోజనం చేసిన తరువాత మిగిలిన అన్నంతో భార్యతో కలసి వారు భోజనం చేసేవారు. హుజూర్ (స) పై ఉన్నటు వంటి ప్రేమాభిమానం మరియు విధేయత, వినమ్రతల వలన హుజూర్ (స) భోజనం చేసిన వ్రేళ్ళ అచ్చులలోనే వ్రేళు వేసి భోజనం చేసేవారు. ఇతర అనుచరులు కూడ హుజూర్ (స) కొరకు భోజనంను పంపేవారు. " (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 267-268)

ఈ విషయాన్ని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ విధముగా తెలిపారు: కొన్ని వాక్యములు, కొన్ని మాటలు నూతనత్వాన్ని ఉట్టిపడేలా చేస్తాయి. కావున విషయం మొత్తాన్ని చదివి వినిపించెదను. వాస్తవానికి విషయం ఇదే అయినప్పటికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి తమదైన శైలిలో తెలియ జేస్తుంటారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా వ్రాసారు:

హుజూర్ (స) మదీనా నగరంలోకి ప్రవేశించిన తరువాత హుజూర్ (స) ఒంటె ఏ ఏ వీధిలో నుండి ప్రయాణించసాగిందో ఆయా వీధులలోని ప్రతి ఒక్కరు హుజూర్ (స) తమ ఇంట్లోనే బస చేయాలని ఆకాంక్షించేవారు. ఆ వీధిలోని ప్రతి కుటుంబీకులు తమ గుమ్మం ముందు నిలబడి హుజూర్ (స)ను స్వాగతించేవారు. అంతేగాకా "ఓ రసూలుల్లాహ్! ఇది మా ఇల్లు, ఇది మా ధనము, ఇవి మా ప్రాణాలు ఇవన్నియు మీ కొరకు అంకితం. ఓ రసూలుల్లాహ్! మీకు రక్షణ కల్పించు సామార్థ్యం మాకు ఉన్నది, కావున మీరు మా ఇంట్లోనే బస చేయండి" అని అభ్యర్థించేవారు. కొందరు మాత్రం అమితమైన అభిమానం వలన హుజూర్ (స) తమ ఇంట్లోనే బసచేయాలనే ఉద్దేశంతో ముందకు వెళ్ళి ఒంటె ముక్కు త్రాడును పట్టుకునేవారు. అందుకు హుజూర్ (స) ప్రతి ఒక్కరితో "మీరు నా ఒంటెను వదిలివేయండి, అది ఈ రోజు దైవాదేశం మేరకు నడుచుకొంటుంది. దేవుడు నిర్ణయించిన చోటనే అది ఆగుతుంది" అని చెప్పేవారు. చివరకు ఆ ఒంటే మదీనాకు చివరిలో ఉన్నటు వంటి బనూ నజ్జార్‌కు తెగకు చెందిన అనాథల భూమి వద్దకు చేరుకొని ఆ ఒంటె కూర్చున్నది. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం " మేము ఇక్కడే నివాసముండాలని అల్లాహ్ కోరుకుంటున్నాడు" అని తెలిపి, "ఈ భూమి ఎవరిది?" అని అడిగారు. అందుకు ఆ భూమి ఇద్దరు అనాథలది. కావున వారి సంరక్షకుడు ముందుకు వచ్చి " ఓ రసూలుల్లాహ్! ఇది ఫలాన ఫలాన అనాథల భూమి, మీకు అప్పగించుటకు సిద్ధముగా ఉన్నాము" అని విన్నవించు కున్నారు. అందుకు హుజూర్ (స) "ఒకరి భూమిని మేము ఉచితముగా తీసుకోము " అని తెలుపగా, చివరికి ఆ భూమికి వెల నిర్ణయించారు, అలాబహుజూర్ (స) ఆ భూమిపై మస్జిద్ మరియు తమ కొరకు గృహాలను నిర్మించుటకు నిశ్చయించుకున్నారు. ఆ తరువాత హుజూర్ (స) ఈ భూమికి సమీపంలో ఎవరి ఇల్లు ఉన్నది? అని ప్రశ్నించగా, అబూ అయ్యూబ్ అన్సారి రజి ముందుకు వచ్చి ఓ రసూలుల్లాహ్! మా ఇల్లు అందరి కంటే సమీపంలో ఉన్నది, మీ కొరకు సిద్ధముగా ఉన్నది అని విన్నవించుకున్నారు. అప్పుడు హుజూర్ (స) " ఇంటికి వెళ్ళుము, మా కొరకు ఒక గదిని సిద్ధము చేయుము" అని సూచించారు. అబూ అయ్యూబ్ రజిగారిది రెండు అంతస్తుల భవనం. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు పై అంతస్తును సిద్ధము చేయగా, హుజూర్ (స) మాత్రం తమను కలుసుటకు వచ్చేవారికి ఇబ్బంధి కలుగకుండా ఉండడ కోసం క్రింది అంతస్తులోనే ఉండుటకు సుముఖతను చూపారు. మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా వ్రాసారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అన్సార్‌లకు ఉన్నటు వంటి ప్రేమాభిమనాలు ఆ సందర్భములో కూడ బహిర్గతమయ్యాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆకాంక్ష మేరకు హుజూర్ (స) క్రింది అంతస్తులో ఉండుటకు అబూ అయ్యూబ్ అన్సారి రజి అంగీకరించినప్పటికి, క్రింది అంతస్తులో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పడుకోగా, మనం పైన పడుకోవడం హుజూర్ (స) ను అగౌర వ పర్చినట్లు అవుతుందనే ఆలోచనతో వారు పై అంతస్తులో నిద్రపోకుండా రాత్రియంతయు మేల్కొనియే ఉన్నారు. ఇది కూడ ఒకరకమైన ప్రేమయే. అనుకోకుండా ఆ రాత్రి నీళ్ళ తొట్టికి చిల్లు పడడం వలన నీళ్ళు క్రిందికి కారసాగాయి. ఆ నీళ్ళు ఎక్కడ క్రిందికి ఇంకిపోయి హుజూర్ (స) పై పడుతాయో అనే భయంతో హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి తన చొక్కాను తీసుకవచ్చిఆ నీటిపై వేసి ఆ ప్రాంతం ఎండిపోయే వరకు తుడుస్తూనే ఉన్నారు. ఉదయం వేళ మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని రాత్రివేళ జరిగినదంతయు వివరించగా, హుజూర్ (స) పై అంతస్తులో బస చేయుటకు సుముఖతను తెలిపారు. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి ప్రతి రోజు అన్నం వండి హుజూర్ (స) కు పంపించే వారు. హుజూర్ (స) భోజనం చేసిన తరువాత మిగిలిన అన్నంను తిరిగి పంపించగా ఆ అన్నమును శుభముగా భావించి కుటుంబీకులందరు భుజించేవారు. కొన్ని రోజుల తరువాత ఇతర అన్సార్ అనుచరులు కూడ పదే పదే పట్టుబట్టి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు రోజు ఒకరుగా అన్నం పంపించుటకు అనుమతిని పొందారు. అలా హుజూర్ (స) గృహాలు మరియు మస్జిద్ నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు రోజుకు ఒకరుగా అనుచరులు భోజనం పంపించే వారు." (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 228-229)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్ నుండి వినిపించడం జరిగింది. ఇప్పుడు మరొక కథనము ఈ విధముగా గలదు:

హజ్రత్ అబూ అయ్యూబ్ ఇలా ఉల్లేఖించారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మా ఇంట్లో బస చేశారు. దైవ ప్రవక్త (స) క్రింది అంతస్తులో, అబూ అయ్యూబ్ అన్సారి రజిపై అంతస్తులో నివాసముండసాగారు. మరల

కథకుడు ఈ విధముగా తెలిపారు: ఒక రాత్రి హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి మేల్కొని మనం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పడుకున్న చోటుకు సమానమైన చోటులో పడుకున్నాము, ఇది భావ్యంకాదు అని భావించి ప్రక్కకు జరిగి ఆ రాత్రి యంతయు ఒక కోణంలోనే పడుకున్నారు. మరుసటి రోజు ఉదయం వేళ హుజూర్ (స) సన్నిధికి చేరుకొని జరిగిన విషయాన్ని తెలియజేయగా, హుజూర్ (స) క్రింది అంతస్తులోనే తమకు సౌకర్యముగా ఉన్నదని తెలిపారు. అందుకు వారు మీరు క్రింది అంతస్తులో ఉండగా మేము పై అంతస్తులో నివాసం ఉండడం మా నుండి కాదని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ (స) పై అంతస్తులోకి మకాం మార్చినారు. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి క్రింది అంతస్తులోకి మకాం మార్చినారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు వారు భోజన ఏర్పాట్లు చేసేవారు. హుజూర్ (స) భోజనం చేసిన తరువాత మిగిలిన అన్నంను తిరిగి పంపించగా, హుజూర్ (స) ఎక్కడి తమ వ్రేళ్ళను కలిపి తిన్నారు అని సేవకుడిని అడిగి తెలుసుకొని, వారు కూడ అక్కడి నుండే ఆ భోజనాన్ని శుభముగా భావిస్తూ భుజించేవారు. అనగా హుజూర్ (స) భుజించిన చోట నుండే వారు కూడ భుజించేవారు. ఒకసారి వారు హుజూర్ (స) కొరకు వెల్లుల్లి వేసి రుచికరమైన వంటకాలు వండించారు. ఆ వంటకాలలో మిగిలిపోయి, తిరిగి వచ్చిన భోజనంను చూసి సేవకుడితో ఈ రోజు హుజూర్ (స) ఏ చోటు నుండి భోజనాన్ని ప్రారంభించారు అని అడిగి తెలుసుకోగా, అందుకు ఆ సేవకుడు ఈ రోజు హుజూర్ (స) అసలు భోజనమే చేయలేదని సమాధానం ఇచ్చాడు. అందుకు వారు ఆందోళన చెందుతూ హుజూర్ (స) వద్దకు చేరుకొని, హుజూర్! వెల్లుల్లి నిషేధించబడినదా? అని అడుగగా, లేదు కాని అది నాకు ఇష్టముండదు అని హుజూర్ (స) సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి మీకు నచ్చని ప్రతి పదార్థం నాకు కూడ నచ్చదు లేదా మీరు ఇష్ట పడని పదార్థంను నేను కూడ ఇష్టపడను అని తెలిపి ఆ నాటి నుండి వెల్లుల్లి వాడకంను వదిలివేశారు. మరల కథకుడు ఇలా తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు దేవదూతలు వస్తుంటారు, ఇది ముస్లింకు చెందిన కథనము. అందులో ఈ విధముగా పేర్కొని ఉన్నది. దేవదూతలు వస్తుంటారు, అనగా దైవ సందేశం అవతరిస్తుంటుంది. అందు వలన వాసన వచ్చునట్టి పదార్థాలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇష్టపడేవారు కాదు. అంతేగాని వెల్లుల్లి నిషేదించబడలేదు.

ముస్లిం గ్రంథములో ఈ కథనము ఈ విధముగా పేర్కొనబడింది. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజిఈ విధముగా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు భోజనంను పంపగా, హుజూర్ (స) భుజించేవారు. ఆ తరువాత మిగిలిన భోజనాన్ని మాకు తిరిగి పంపించేవారు. ఒక రోజు హుజూర్ (స) భుజించకుండానే భోజనాన్ని తిరిగి పంపించారు. ఎందుకనగా ఆ వంటకాళకన్న వెల్లుల్లి వేయడబడింది. విషయం తెలుసుకున్న అబూ అయ్యూబ్ అన్సారి రజి హుజూర్ (స) సన్నిధికి చేరుకొని, హుజూర్! వెల్లుల్లి నిషేదించబడిందా? అని అడిగితెలుసుకోగా, అందుకు హుజూర్ (స) నిషేధించబడలేదు, కాని దాని నుండి వచ్చే వాసన వలన నేను దానిని అయిష్టపడుతాను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి మీరు ఇష్టపడని పదార్థంను నేను కూడ ఇష్టపడను అని తెలిపారు. (సహీ ముస్లిం, కితాబుల్ అష్రబతు, బాబ్ ఇజాబతు అకల సౌమ్.... హదీస్ 5356-5358)

ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్‌కు చెందిన మరొక కథనములో ఈ విషయము ఈ విధముగా గలదు: స్వయముగా అబూ అయ్యూబ్ అన్సారి రజి ఈ విధముగా తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మా ఇంటి క్రింది అంతస్తులో నివాసముండేవారు. మేము పై అంతస్తులో నివాసముండేవారము. ఒకరాత్రి వేళ పై అంతస్తులోని నీళ్ళతొట్టికిచిల్లుపడి నీరు క్రిందికి కారసాగింది. ఆ నీటిచుక్కలు ఎక్కడ క్రిందికి ఇంకిపోయి హుజూర్ (స)పై కురుస్తాయో అనే భయంతో ఉమ్మే అయ్యూబ్ ఒక దుప్పటిని తీసుకవచ్చి ఆ నీటిని తూడ్చి ఆ ప్రాంతాన్ని ఎండబెట్టారు. మరుసటి రోజు ఉదయం నేను భయం భయంతో హుజూర్ (స) సన్నిధికి చేరుకొని ఓ రసూలుల్లాహ్! మేము పై అంతస్తులో ఉండడం సబబు కాదు. మీరు పై అంతస్తులో నివాసం ఉండండి అని విన్నవించుకోగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై అంతస్తులోకి మకాం మార్చారు. హుజూర్ (స) సామాగ్రి చాలా తక్కువగా ఉండేది. మరొక రోజు నేను హుజూర్ (స)తో ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు నాకు మిగిలిన అన్నంను తిరిగి పంపిన తరువాత ఆ పల్లెంను పరిశీలించి చూడగా, మీ వ్రేళ్ల గుర్తులను చూసి ఆ చోటు నుండే నేను భుజించేవాడిని, కాని ఈ రోజు పరిశీలించి చూడగా మీ చేతి వ్రేళ్ళ గుర్తులు నాకు కనిపించలేదు?, కారణం ఏమిటో? తెలుసుకోవచ్చా? అని విన్నవించుకోగా, అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం " నీవు చెప్పినదే నిజమే, ఈ రోజు వంటకంలో ఉల్లిపాయలు ఉన్నాయి. ఈ కథనములో వెల్లుల్లికి బదులు ఉల్లిపాయలు అని పేర్కొనబడింది. నా వద్దకు దేవదూతలు వస్తుంటారు కావున వాసన వచ్చే ఆ వంటకాలను నేను తినుటకు ఇష్టపడలేదు. కాని మీరు తినవచ్చును" అని బదులిచ్చారు. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 7, పుట 781, హదీస్ 23966, అబూ అయ్యూబ్ అన్సారి ప్రచురణ ఆలముల్ కుతుబ్ బెహిరూత్ లిబ్నాన్ 1998).

హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజికు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి బదర్, ఉహద్, ఖందఖ్ వంటి యుద్ధాలతో పాటి ఇతర అన్ని యుద్ధాలలో పాల్గొను అదృష్టం లభించినది. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 369, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహిరూత్ 1990).

హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి ఇలా ఉల్లేఖించారు: మేము బదర్ యుద్ధం కొరకు వరుసలలో నిలబడగా, కొందరు వరసలో గాకుండా ముందుకు నిలబడ్డారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని చూస్తూ నాతో సమానంగా, నాతో సమానంగా అని అన్నారు. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 7, పుట 780, అబూ అయ్యుబ్ అన్సారి హదీస్ 23963, ఆలముల్ కుతుబ్ బెహిరూత్ 1998) అనగా నన్ను అనుసరించండి, నా కన్న ముందుకు వెళ్ళకండి అని అర్థం.

హజ్రత్ సఫియా రజి అప్పగింతల కార్యక్రమము రోజున ఈ విషయంను కూడ గతంలో తెలియజేయబడింది. కాని ఇక్కడ కూడ వివరముగా తెలియజేయుదును. హజ్రత్ సఫియా అప్పగింతల కార్యక్రమము రాత్రివేళ హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారిరజి రాత్రి వేళ అంతయు హుజూర్ (స) గుడారమును కాపల కాసారు. గుడారం నలువైపుల కాపాల కాసారు. ఉదయం వేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూ అయ్యూబ్ అన్సారి రజిని గుడారం ముందు చూసి, ఓ అబూ అయ్యూబ్ ! విషయం ఏమిటి? అని అడిగారు, అందుకు వారు ఓ రసూలుల్లాహ్ ! ఆ మహిళ విషయంలో నేను భయభ్రాంతులకు గురైనాను. ఎందుకనగా ఆ మహిళ తండ్రి, ఆమే భర్త, వారి జాతి వారందరు యుద్ధంలో మృతిచెందారు. పైగా ఆ మహిళ అవిశ్వాస స్థితిలో నుండి ఇప్పుడిప్పుడే విశ్వాస స్థితిలోకి వచ్చింది. అందుకోసం నేను రాత్రియంతయు మీకు కాపలాగా కాస్తు ఉన్నాను అని సమాధానం ఇచ్చారు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి కోసం అల్లాహుమ్మ హ్ఫజ్ అబా అయ్యూబ కమా బాత యఅఫజుని అనగా ఓ అల్లాహ్! గడిచిన రాత్రి వారు ఎలా నాకు రక్షణ కల్పించారో అదే విధముగా అబూ అయ్యూబ్‌కు రక్షణ కల్పించుము అని దుఆ చేశారు. ఇమాం సుహైల్ ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ మేరకు హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారిని కాపాడినాడు. చివరికి రోమన్‌లు వారి సమాధిని కాపాడేవారు, వారి మాధ్యమంగా రోమన్‌లు నీటి కోసం దైవాన్ని వేడుకోగా,వారికి వర్షం కురిసేది.

(సీరత్ హల్బియా సంపుటి 3, పుట 65, ఘజ్వాయే ఖైబర్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహిరూత్ లిబ్నాన్).

హజ్రత్ మహ్మూద్ ఇలా తెలిపారు: హజ్రత్ ఇత్బాన్ బిన్ మాలిక్ అన్సారి రజియల్లాహ్ తాలా అన్హు తెల్పుచుండగా హజ్రత్ మహ్మూద్ ఇలా విన్నారు: హజ్రత్ ఇత్బాన్ బిన్ మాలిక్ రజి బద్రి అనుచరులలో ఒకరు. వారు ఇలా తెలిపారు. నేను నాజాతి ప్రజలైన బనూ సాలింకు నమాజ్ చదువించేవాడిని. నా ఇంటికి మరియు నా జాతిప్రజల ఇళ్ళమధ్యలో ఉన్నటు వంటి మస్జిద్ మధ్యలో ఒక కాలువ ఉన్నది. వర్షాలు కురుస్తున్నప్పుడు పొంగిపొర్లుతున్న ఆ కాలువను దాటి నేను మస్జిద్‌కు చేరుకునేవాడిని కాదు. అందు వలన ఒకరోజు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని " నా చూపు మందగించినది, వర్షాలు పడినప్పుడు మా మధ్యలో ఉన్నటు వంటి కాలువ వేగంగా ప్రవహిస్తుంటుంది. కావున నేను ఆ కాలువను దాటి వెళ్ళలేని పరిస్థితి. అందుకని మీరు ఒకసారి మా ఇంటికి వచ్చి ఒక చోట మీరు నమాజ్ సల్పినచో నేను ఆ ప్రాంతాన్ని నమాజ్ సల్పుటకు ప్రత్యేకించుకుంటాను" అని విన్నవించుకున్నాను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం "సరే నేను వస్తాను " అని అనుమతినిచ్చారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూ బకర్ రజి ఇరువురు కలసి మరుసటి రోజు మా ఇంటికి వచ్చారు. రసూలుల్లాహ్

సల్లల్లాహు అలైహి వసల్లం అస్సలాము అలైకుం అని తెలుపగా, నేను వ అలైకుం అస్సలాము అనిసమాధానం ఇచ్చాను, అప్పుడు హుజూర్ (స) ఇంట్లోకి వచ్చి, నేను ఏ చోట నమాజ్ సల్పుటకు ఇష్టపడుచున్నావు అని నా అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. అనగా నీవు నమాజ్ సల్పుటకు నన్ను మీ ఇంటికి ఆహ్వానించావు, మరి నేను నమాజ్ సల్పుటకు నీవు ఏ చోటను ఎంచుకున్నావు అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అడిగి తెలుసుకున్నారు. అందుకు నేను ఆ చోటును చూపగా, హుజూర్ (స) అక్కడ నమాజ్ సల్పినారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడి అల్లాహు అక్బర్ అని పలికారు. మేము హుజూర్ (స) వెనుక వరుసలో నిలబడ్డాము. హుజూర్ (స) రెండు రకాతుల నమాజ్ చదువించారు. ఆ తరువాత సలాంలు తిప్పారు. హుజూర్ (స)తో పాటు మేము కూడ సలాంలు తిప్పాము. ఆ తరువాత నేను హుజూర్ (స) కొరకు ఖజీరహ్ విందు అనగా మాంసం మరియు గోధుమ పిండితో చేసే వంటకంను ఏర్పాటు చేశాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా ఇంటికి వచ్చిన విషయంను తెలుసుకున్న కాలని వాసులలో కొందరు హుజూర్ (స)ను చూడడం కోసం పరుగెత్తుకుంటూ వచ్చారు. వారిలో ఒక వ్యక్తి మాలిక్ ఎక్కడ? నాకు అతడు కనిపించడం లేదు అనిఅని అడిగాడు. అంతలోనే మరొక వ్యక్తి అతడు దాంబికుడు అని అన్నాడు. మరల ఆ వ్యక్తి మరోక అనుచరుని గూర్చి వారు ఎక్కడా? అని అడుగగా, మరొకరు వారు కూడ దాంబికుడని, వారికి అల్లాహ్ మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమాభిమానాలు లేవు, అందుకే వారు రాలేదు అని అన్నాడు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో " అలా అనకుము, ఎందుకనగా వారు లా ఇలాహా ఇల్లల్లాహు అని ప్రకటించిన విషయం మీకు తెలియదా?, వారు ఆ ప్రకటనతో అల్లాహ్ ప్రీతిని ఆశిస్తున్నారు" అని అన్నారు. అందుకు ఆ వ్యక్తి " అల్లాహ్ మరియు దైవ ప్రవక్తయే ఈ విషయంను బాగుగా ఎరుగును, దేవుని ప్రమాణం! మేము మాత్రం వారిని దాంబికులతో స్నేహం చేస్తుండగా, వారితో ఎక్కువగా ముచ్చటిస్తుండగా చూస్తున్నాము" అని అన్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం "ఎవరైతే లా ఇలాహా ఇల్లల్లాహు అని ప్రకటిస్తూ, అల్లాహ్ ప్రీతిని పొందుటకు ప్రయత్నించెదరో వారిపై నరకం నిషేదించబడును" అని తెలిపారు. హజ్రత్ మహ్మూద్ బిన్ రబిఅ ఇలా తెలిపారు: నేను ఆ విషయాన్ని యజీద్ బిన్ ముఆవియా నాయకత్వం వహిస్తున్న సైన్యంలోని కొంత మంది సైనికులకు తెలిపాను. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో ఒకరైన హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి కూడ అక్కడే ఉన్నారు. వారు ఆ యుద్ధంలో ఈజిప్ట్ ప్రాంతంలో అమరులైనారు. ఆ విషయంను విన్న తరువాత నేను తెల్పిన విషయాన్ని హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి తిరస్కరిస్తూ ఇలా అన్నారు: దేవుని ప్రమాణం! నీవు తెల్పినట్లుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అలా తెల్పినారంటే నేను నమ్మను. అనగా కేవలం లా ఇలాహా ఇల్లల్లాహు అని పలికినంత మాత్రాన్నే నరకం నిషేదించబడుతుందనే విషయాన్ని నేను నమ్మడంలేదు. మొత్తానికి మరల కథకుడు ఇలా తెలిపారు: వారి తిరస్కరణ నన్ను బాధించినది. ఈ విషయాన్ని గూర్చి నేను చాలా ఆందోళన చెందసాగాను. అప్పుడు నేను అల్లాహ్ తాలాతో " నేను సురక్షితముగా ఈ యుద్ధం నుండి ప్రాణాలతో బయటపడినచో ఈ విషయంను గూర్చి నేను నేరుగా హజ్రత్ ఇత్బాన్ బిన్ మాలిక్ రజియల్లాహు తాలా అన్హునే వారి మస్జిద్‌కు వెళ్ళి వారు ప్రాణాలతో ఉన్నట్లైయితే అడిగి తెలుసుకుంటాను" అని ఒక కోరిక కోరుకున్నాను. మొత్తానికి నేను సురక్షితముగా ప్రాణాలతోనే బయటపడ్డాను. అలా మార్గమధ్యలోనే హజ్‌లేదా ఉమ్రాకు ఎహ్‌రామ్ కట్టుకొని హజ్ లేదా ఉమ్రాను పూర్తిచేసి మదీనాకు చేరుకున్నాను. ముందుగానేను బనూ సాలిం వీధిలోకి వెళ్ళి చూడగా, హజ్రత్ ఇత్బాన్ బిన్ మాలిక్ చాలా వృద్ధాప్యానికి చేరుకున్నారు. వారి చూపు మందగించినది. అయినా కూడ వారు తమ తెగ వారికి నమాజ్ చదువించుచున్నారు. వారు నమాజ్ చదువించిన తరువాత సలాం తిప్పారు. అప్పుడు నేను వారికి సలాంలు తెల్పి నన్ను నేను పరిచయం చేసుకున్నాను. ఆపై వారిని ఆ విషయాన్ని అడిగి తెలుసుకున్నాను. అందుకు వారు మొదటి సారిగా ఎలా నాకు తెల్పినారో అదే విధముగా తెల్పినారు.

(సహి బుఖారి, కితాబుల్ తహజ్జుద్, బాబ్ స్వలాతి న్నావాఫిలి జమాఅతిన్ హదీస్ సంఖ్య 1186)( లుఘుతుల్ హదీస్ సంపుటి 1, పుట 580).

అవును ఆ విషయం నిజమే. నేను స్వయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా విన్నాను. అనగా ఎవరైతే లా ఇలాహా ఇల్లల్లాహ్ అని ప్రకటిస్తారో వారిపై నరకం నిషేదించబడును కాని హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి ఈ విషయాన్ని స్వీకరించేవారు కాదు. అని అన్నారు. ఈ విషయమును గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి గారు కూడతమ అభిప్రయామును ఈ విధముగా తెల్పినారు: హదీస్‌లో మన్ ఖాల లా ఇలాహ ఇల్లల్లాహ్ యబ్‌తఘి బిజాలిక వజిహిల్లాహి ఈ పదాలే మనకు కనిపిస్తుంటాయి. ఈ పూర్తి హదీస్ అనువాదంను చదివి వినిపిస్తాను. అందులో ఈ విషయమును గూర్చి వివరణ కూడ వస్తుంది. అనగా మహ్మూద్ బిన్ రబిఅ ఇలా ఉల్లేఖించారు: నేను ఇత్బాన్ బిన్‌మాలిక్ తెల్పుచుండగా విన్నాను: ఎవరైతే స్వచ్ఛమైన మనస్సుతో దేవుని ప్రీతిని ఆకాంక్షిస్తూ లా ఇలాహా ఇల్లల్లాహ్ అని ప్రకటిస్తారో అలాంటి వారందరిపై అల్లాహ్ తాలా నరకాన్ని నిషేదించును అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. కాని నేను ఈ కథనాన్ని హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి ఉన్నటు వంటి ఒక సమావేశంలో వినిపించగా, వారు ఈ కథనాన్ని తిరస్కరించారు. పైగా దేవుని ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారంటే నేను ఏ మాత్రం నమ్మను అని కూడ అన్నారు. మరల వారు ఇలా వ్రాసారు: ఈ హదీస్‌లో హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి కథనాన్ని తెలియపర్చుటకు అనువైన సిద్ధాంతం గల ఒక హదీస్‌ను పరిగణలోకి తీసుకుంటూ పై కథనాన్ని అంగీకరించుటకు వెనుకడుగు వేశారు. హదీస్‌లు సమీకరించుటకు ఒక విధానం గలదు. ఆ విధానాన్ని హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి ప్రాథమికంగా తీసుకొని తమ వాదనను వినిపించారు. అనగా తమకు ఉన్నటు వంటి అవగాహన వలన, వారు ప్రాథమికంగా తీసుకున్న హదీస్ వలన వారు పై కథనాన్ని స్వీకరించుటకు సిద్ధముగా లేకుండిరి. మరల మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు ఈ విధముగా తెలిపారు: హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి చూపునట్టి కారణం, చేప్పు విశ్లేషన వందకు వంద శాతం సరికాకపోవచ్చును. కాని అనుచరులు మాత్రం ప్రతి హదీస్‌ను గ్రుడ్డిగా నమ్మేవారు కాదనే విషయాన్ని ఈ హదీస్ నిరూపిస్తున్నది. పై హదీస్ ద్వారా మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు ఈ విషయాన్ని గ్రహించారు. అనుచరులు హదీస్‌లను పరిశీలించేవారు, వాటి పూర్వపరాలను తెలుసుకునేవారు. మరల వారు ఈ విధముగా వ్రాసారు: మొత్తానికి అనుచరులు గ్రుడ్డిగా ప్రతి హదీస్‌ను నమ్మేవారు కాదు. కథనం మరియు వాస్తవికతను పరిగణలోకి తీసుకొని రెండు విధానాలను పరిశీలించి ఆ తరువాత స్వీకరించేవారు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ (స) పుట 16).

బుఖారికి చెందిన ఈ కథనాన్ని విశ్లేషిస్తూ హజ్రత్ సయ్యద్ వలి ఉల్లాహ్ షా రజి గారు ఈ విధముగా వ్రాసారు: హజ్రత్ మహ్మూద్ బిన్ రబిఅ తెల్పుచుండగా వారు అనగా హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజిపై కథనమును విని తిరస్కరించారు. వారు తిరస్కరించుటకు గల కారణం ప్రజలు తమ ఆచరణలను సంస్కరించుకోకుండా కేవలం నోటితో లా ఇలాహా ఇల్లల్లాహ్ అని పలికినంత మాత్రమున నరకం నిషేదించబడదు అనేది వారి తిరస్కరణకు కారణమని మరి కొందరు పేర్కొంటారు. ఇది నిరూపించబడిన ఇస్లామీయ సమస్య. మంచిదే, పూర్తిగా ఇలాగే ఉంటుంది. కాని మరల షా గారు ఇలా వ్రాసారు: కాని యబ్‌తఘి బిజాలిక వజ్‌హిల్లాహి అనే వాఖ్యం ఇది ఏ ఏకేశ్వర ప్రకటన స్థితికి చెందినచో మనకు తెల్పుతుంది. అనగా మనస్ఫూర్తిగా దైవాకాంక్షను కోరుకుంటూ లా ఇలాహా ఇల్లల్లాహ్ అని ప్రకటిస్తారో వారిపై నరకం నిషేదించబడుతుంది. మరల ఇలా వ్రాసారు: మొత్తానికి హజ్రత్ మహ్మూద్ రెండవ సారి పరిశీలించుటకు గల కారణం కూడ బహుశా వారు పూర్తి పదాలను సరిగా వినక పోయి ఉండవచ్చునని భావించారు. అలా వారు రెండవసారి పరిశీలించినప్పుడు వారు విన్న మరియు తెల్పిన కథనాల పదాలు సరైనవే అని తేలిపోయింది. మరల ఇలా వ్రాసారు: ఒకరి విశ్వాసం లేదా దాంబికత్వం గురించి ఇతరుల ముందు చర్చించడం కూడ సమంజసం కాదు. ఒకరి విశ్వాసం లేదా దాంబికత్వంను గూర్చి ఇతరుల ముందు మాట్లాడుకోవడం , అభిప్రాయాలు సేకరించడం వంటివి సరైన పద్ధతి కాదు. ఫలాన వ్యక్తి దాంబికుడు, ఫలాన వ్యక్తి విశ్వాసం బలహీనముగా ఉన్నది. ఇలా మాట్లాడుకోవడం తప్పు. ఎందుకనగా ఒక సందర్భములో ఇబ్నే దుహ్‌షుమ్‌ను గూర్చి కొందరు తప్పుగా మాట్లాడుకొనుచుండగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ విధానాన్ని తప్పుబట్టారు. ఇలా ప్రజల మధ్య మాట్లాడుకోవడం మంచి పద్ధతి కాదని తమ అయిష్టతను వ్యక్తపరిచారు. ఇలాంటి సంభాషణలు వారి సంస్కరణకు బదులుగా వారిని కుట్రలు కుతంత్రాలకు లోనగునట్లు చేయును. (సహి బుఖారి, ఇతాబుల్ తహజ్జుద్, బాబ్ స్వలాతుల్ నవాఫిల్ జమాఅత్ హదీస్ 1186, సంపుటి 2, పుట 565, నజారత్ ఇషాఅత్ రబ్వా).

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి మరియు హజ్రత్ మిస్వర్ బిన్ మఖ్రమ రజిలు అబ్వా ప్రాంతంలో స్నానంచేయు విధానంలో బేధాభిప్రాయాలను వ్యక్త పరిచారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి ఎహ్రామ్ కట్టుకున్న వారు తమ తలను కడుక్కొవచ్చును అని తెలిపారు. హజ్రత్ మస్వర్ బిన్ మఖ్రమ ఎహ్రామ్ కట్టుకున్న వారు తమ తలను కడుక్కోరాదు అని తెలిపారు. కథకుడు మరల ఇలా తెల్పినారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి నన్ను హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజిను తీసుకొని రమ్మని పంపగా, వారు రెండు కర్రలపై వస్త్రంతో పరదా చేసుకొని వాటి మధ్యలో స్నానం చేస్తుండగా నేను వారి వద్దకు చేరుకున్నాను. నేను వారికి అస్సలాము అలైకుం అని తెలిపాను. అందుకు వారు ఎవరు? అని అడిగారు. అప్పుడు నేను అబ్దుల్లాహ్ బిన్ హునైన్ అని పరిచయం చేసుకున్నాను. ఎహ్రామ్ కట్టుకొని తల స్నానం చేయరాదని కొందరు ప్రచారం చేస్తున్నారు కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎహ్రామ్‌ను కట్టుకున్న సమయంలో ఏ విధముగా తల స్నానం చేసేవారో తెలుసుకొని రమ్మని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి గారు నన్ను మీ వద్దకు పంపారు అని చెప్పాను. అందుకు హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి తన చేతులతో తన స్నానపు పరాదాను క్రిందికన్నారు. అప్పుడు నాకు వారి తల కనిపించసాగింది. అనగా వారు స్నానం చేసుకోవడానికి కట్టుకున్న పరదాల పై భాగాన్ని క్రిందికి జరుపగా నాకు వారి తల స్పష్టముగా కనిపించసాగింది. అప్పుడు వారు తన స్నానానికి సహాయంగా నీళ్ళు పోస్తున్న సేవకునితో తలపై నీళ్ళు పోయమని చెప్పగా అతడు నీళ్ళు పోసాడు. అప్పుడు వారు తమ రెండు చేతులతో తన తలను రుద్దుకున్నారు. చేతులను ముందుకు తీసుకవచ్చి మరల వెనుకకు తీసుకవెళ్ళారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం ఎహ్రామ్ కట్టుకొని ఇలా తల స్నానం చేస్తుండగా నేను చూశాను అని వారికి చూపించారు. (సహి బుఖారి, కితాబుల్ జజాఅసయ్యద్, బాబ్ ఇఖ్తిసాలిల్ ముహ్రిమ్ హదీస్ సంఖ్య 1840). అనగా ఒకసారి ముందుకు ఆ తరువాత వెనుకకు చేతులను తీసుకెళ్ళి తలను నీటితో రుద్దుకున్నారు.

హజ్రత్ సయీద్ బిన్ ముసయ్యిబ్ రజిఇలా తెలిపారు: ఒకసారి హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రదమైన వెంట్రుకలలో ఒక గడ్డి ముక్క లేదా దారపు ముక్కను చూసి దానిని తీసివేశారు. ఆపై హుజూర్ (స) కు చూపించారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం " అబూ అయ్యూబ్‌కు ఇష్టంలేని వస్తువులను కూడ అల్లాహ్ తాలా వారి నుండి దూరం చేయును గాకా! అని దుఆ చేశారు. మరొక కథనములో ఓ అబూ అయ్యూబ్ ! నీకు ఎలాంటి కష్టం రాదు అని అన్నట్లు గలదు. (కంజూలుల్ ఆమాల్, సంపుటి 13, పుట 614, హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి హదీస్ సంఖ్య 37568, 37569, ప్రచురణ మోస్ససతు రిసాలతు 1985).

హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి జమల్, సఫ్ఫైన్, నేహర్వాన్ యుద్ధాలలో హజ్రత్ అలీ రజి సైన్యంలో అందరి కన్న ముందు వరసలో ఉండేవారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 6, పుట 22, హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2003).

హజ్రత్ అలీ రజికు హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజిపై ఉన్న నమ్మకం మనకు ఈ ఘటన ద్వారా తెలుస్తుంది. హజ్రత్ అలీ రజికూఫాను తమ రాజధానిగా ఏర్పాటు చేసుకొని అక్కడికి నివాసాన్ని మార్చినప్పుడు హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజిని మదీనాకు గవర్నర్‌గా నియమించారు. అలా వారు హిజ్రి40వ సంవత్సరము వరకు మదీనాకు గవర్నర్‌గానే కొనసాగారు. చివరికి బుసర్ బిన్ అబూ అర్తాత్ నాయకత్వంలో అమీరే ముఆవియా సిరియా సైన్యం మదీనాపై దాడిచేసినప్పుడు హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి మదీనాను వీడి కూఫాకు వెళ్ళిపోయారు. అప్పటి వరకు ప్రాణాలతో ఉన్నటు వంటి ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు ఖిలాఫత్ ఆస్థానం నుండి ప్రతి నెల పించన్లు అందించబడేవి. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి పించను ప్రతి నెలకు నాలుగు వేలు ఉండగా, హజ్రత్ అలీ రజితమ ఖిలాఫత్ కాలంలో దానిని ఇరవై వేలకు పెంచారు. గతంలో వారి భూమిని ఎనమిది మంది బానిసలు సాగు చేయుచుండగా తరువాత కాలంలో హజ్రత్ అలీ రజి వారి సంఖ్యను 40కు పెంచారు. (తారీకే తబ్రీ, సంపుటి 3, పుట 153, సుమ్మ దఖల్త సనత అర్బయీన్.... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1987)( సేకరణ: సీరతుస్సహాబ, సంపుటి 3, పుట 112, దారుల్ ఇషాఅత్ కరాచి 2004).

హజ్రత్ హబీబ్ బిన్ అబూ సాబిత్ రజి ఈ విధముగా ఉల్లేఖించారు: హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి అమీరే ముఆవియా వద్దకు వచ్చి తనకు అప్పు ఉన్నట్లు విన్నవించుకున్నారు. అందుకు అమీరే ముఆవియా వారి ఇష్ట అయిష్టాలను గూర్చి ఏ మాత్రం పట్టనట్టుగా ఉండిపోయారు. అనగా హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి గారి విషయంను ఏ మాత్రం పట్టించుకోలేదు. పైగా వారు ఏమి అనుకుంటారో అని కూడ ఆలోచించలేదు. అప్పుడు హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి ఇలా అన్నారు. మీరు తరువాత కాలంలో ప్రతి వ్యక్తి తనకు తానే ప్రాధాన్యతనిచ్చుకోవడాన్ని తప్పకుండా చూస్తారు అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. అనగా మీ ప్రాధాన్యతలు మారిపోతాయి. మరల వారు అనగా హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి ఇలా అన్నారు: ప్రాధాన్యతలు మారిపోవు కాలంలో, మీ విషయాన్ని పట్టించుకోని కాలంలో, మీ అభిష్టానికి అనుగుణముగా వ్యవహరించని కాలంలో మీరు సహనంను పాటించండి అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. అందుకు అమీరే ముఆవియా అలా అయినచో మరి మీరు సహనంను పాటించండి అని బదులిచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సహనంను పాటించండి అని తెల్పినారు కదా! కావున మీరు సహనంను పాటించండి అని అన్నారు. అప్పుడు హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి దేవుని ప్రమాణం! ఇకపై నేను ఏనాడు ఏ విషయంను గూర్చి నిన్ను అడుగను అని తెల్పి అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఆ తరువాత హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి బస్రా వెళ్ళిపోయారు. అక్కడ వారు హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి గారి వద్ద బస చేశారు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి వారి కోసం తమ ఇంటిని ఖాళి చేశారు. ఆపై మీరు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వ్యవహరించిన విధముగానే నేను కూడ మీ పట్ల వ్యవహరించెదను, మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇచ్చిన ఆతిథ్యం వలే నేను కూడ మీకు ఆతిథ్యం ఇచ్చెదను అని వారికి ధైర్యంచెప్పారు. ఆపై తమ కుటుంబ సభ్యులను ఆదేశించగా వారందరు బయటికి వెళ్ళిపోయారు. అప్పుడు హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి వారితో " ఇంట్లో ఉన్న వస్తువులన్నియు మీవే" అని వారికి అప్పగించారు. అలా వారు హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజికు నలువై వేల దిర్హమ్‌లను, ఇరవై మంది బానిసలను అప్పగించి వారు వేరొక చోట తమ నివాసానికి ఏర్పాట్లు చేసుకున్నారు. కేవలం వారు ఇంటిని ఇవ్వడమే గాకుండా నలువై వేల దిర్హములను, ఇరవై మంది బానిసలను వారికి అప్పగించారు. (కంజూల్ ఆమాల్, సంపుటి 13, పుట 614–615, హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి, హదీస్ సంఖ్య 37570, మోఅస్ససతు రిసాలతు 1985).

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు

وَاَنْفِقُوْا فِیْ سَبِیْلِ اللّٰہِ وَلَا تُلْقُوْا بِاَیْدِیْکُمْ اِلَی التَّھْلُکَۃِ وَاَحْسِنُوْا اِنَّ اللّٰہَ یُحِبُّ الْمُحْسِنِیْنَ ○

(అల్ బఖ్రాహ్: 196) సూక్తి విశ్లేషణను ఇట్లు తెలిపిరి. "ఈ సూక్తి భావమును అర్థము చేసుకొనుటలో ప్రజలు పొరపాటుకు గురైనారు. "

وَاَنْفِقُوْا فِیْ سَبِیْلِ اللّٰہِ وَلَا تُلْقُوْا بِاَیْدِیْکُمْ اِلَی التَّھْلُکَۃِ وَاَحْسِنُوْا اِنَّ اللّٰہَ یُحِبُّ الْمُحْسِنِیْنَ ○

వీరికి దైవ మార్గములో ఏదైనా బాధ కలిగినప్పుడు వారు తక్షణమే

**ఇమామ్ వాఖ్యములు**

**"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)**

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

ఇట్లంటారు. తమను తాము నాశనము చేసుకొను విషయమిది. ఎందుకనగా అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లనెను. وَلَا تُلْقُوْا بِاَيْدِيْكُمْ اِلَى التَّهْلُكَةِ అనగా తమను నాశనము చేసుకోకుము. మేము ఇందులో ఎలా పాల్గొనవచ్చును. వాస్తవానికి మరణించే ప్రమాదమున్నచో అక్కడి నుండి ముస్లిములు పారిపోవలెను, అచట అధైర్యము ప్రదర్శించవలెను. దీని అర్థము ఇది కానే కాదు. దీని భావమేమనగా శత్రువుతో యుద్ధము జరుగుతున్నప్పుడు తమ ధనమును మంచిగా ఖర్చు చేయుము. మీరు మీ ధనమును నిలుపుకొన్నచో తమను తాము చేతులారా నాశనము కొనుట అగును. ఈ విషయమును గూర్చి హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి ఒక కథనమును ఈ విధముగా తెలిపారు. వారు ఖస్తన్‌తంతానియాను జయించుటకు వెళ్ళినప్పుడు ఈ విధముగా తెలిపారు: ఈ సూక్తి అన్సార్ అయిన మా గురించి అవతరించినది. ఇంకా వారిట్లు తెలిపిరి. ముందుగా మేము మా ధనమును దైవ మార్గములో ఖర్చు చేసేవారము. కాని అల్లాహ్ తఆలా తన ధర్మమునకు శక్తి, గౌరవము ప్రసాదించినప్పుడు మాత్రమే ముస్లిములకు విజయము లభించినది. అప్పుడు మేము ఇట్లంటిమి. ఖుల్‌నా హాల్ నుఖీము ఫి అమ్వాలినా వ నుస్లిహుమా…. అనగా ఇకపై మేము మా ధనమును రక్షించుకొన్నచో, సమకూర్చుకొన్నచో ఉపయోగపడును కదా! అని ఆలోచించ సాగాము. అప్పుడు ఈ సూక్తి అవతరించినది. అనగా తమ ధనమును అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేయుటకు వెనుకాడ కూడదు. ఎందుకనగా మీరలా చేసినచో దీని అర్థము ఇట్లగును. మీరు మీ ప్రాణాలను తమ చేతులారా పోగొట్టుకున్న వారగుదురు. కావున మీరు మీ ధనమును దాచుకొనకుము. తమ ధనమును అల్లాహ్ తఆలా మార్గములో బాగుగా ఖర్చు చేయండి. లేనిచో మీరు ప్రాణాలు కోల్పోతారు. శత్రువులు మీపై విజయము సాధింస్తారు. తద్వారా మీరు నాశనమైపోతారు." (తఫ్సీరే కబీర్ సంపుటి 2, పుట 429).

హజ్రత్ అలీ రజి తర్వాత అమీర్ ముఆవియా పరిపాలన కాలము కొనసాగింది. ఉఖ్బా బిన్ ఆమిర్ జహ్‌నీను ముఆవియాలో ఈజిప్టులో గవర్నర్‌గా నియమించాడు. హజ్రత్ ఉఖ్బా పరిపాలనలో హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజికు రెండు సార్లు ఈజిప్టులో ప్రయాణించే అవకాశము లభించినది. మొదటి సారి ఒక హదీసు తెలుసుకొనుటకు వెళ్ళారు. హజ్రత్ ఉఖ్బాకు ఒక ప్రత్యేక హదీసు తెలుసును అని వారికి తెలిసినది. కేవలం ఒక హదీసు కొరకు వృద్ధాప్యములో ప్రయాణించుటకు హజ్రత్ అబూఅయ్యూబ్ అన్సారిరజి ప్రయాణించారు. రెండవ సారి రోమ్ యుద్ధములో పాల్గొనుటకు వారు ఈజిప్టులో పర్యటించారు. (సీరతుస్సహాబ, సంపుటి 3, పుట 113, భాగం 1, దారుల్ ఇషాఅత్ కరాచి 2004).

మర్వాన్ మదీనాకు గవర్నర్‌గా కొనసాగుచున్న రోజులలో ఒక వ్యక్తి తన ముఖమును నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సమాధికి తగులునట్లుగా కూర్చొని ఉండడంను చూశారు. మర్వాన్ ఇట్లడిగెను. నువ్వు ఏమి చేస్తున్నావు? నువ్వు వంగి సాష్టాంగము చేయడం చేస్తున్నావు ఇది అన్యారాధన అనబడును. మర్వాన్ ఆ వ్యక్తి వద్దకు వచ్చి చూడగా వారు హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి అని తెలిసినది. వారిట్లు సమాధానమిచ్చిరి. అవును! నేను ఈ రాళ్ళ వద్దకు రాలేదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చాను. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 7, పుట 758, అబూ అయ్యూబ్ అన్సారి, హదీస్ సంఖ్య 23983, ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998)(సీరతుస్సహాబ సంపుటి 3, భాగం 1, పుట 116, దారుల్ ఇషాఅత్ కరాచి 2004)

దీని అర్థము ఏమనగా నేను ప్రేమానురాగాల వలన మోకరిల్లాను. ఈ రాళ్ళకు నేను సాష్టాంగము చేయడం లేదు. నేను అన్యారాధనకు పాల్పడడం లేదు. ఇదొక అభిమాన వ్యక్తీకరణ. ఇందులో కూడ అల్లాహ్ తఆలా ఏకత్వము నా మనసులో వుంది. అన్యారాధన కాదు.

అబూఅబ్దుర్రహ్మాన్ హుబ్లీ ఇట్లు ఉల్లేఖించారు. మేము సముద్రములో ప్రయాణిస్తున్నాము. అబ్దుల్లాహ్ బిన్ ఖైస్ మాకు నాయకత్వం వహిస్తున్నారు. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి కూడ మాతో ఉన్నారు. వారు యుద్ధ సమాగ్రిని పంచిపెట్టుచున్నారు. ఆ సమయంలో ఒక మహిళను ఏడుస్తుండగా వారు చూశారు. ఆ మహిళ ఎందుకు ఏడుస్తుంది? అని వారు అడిగి తెలుసుకోగా, ఆమహిళను తమ కుమారుని నుండి వేరు చేశారని సమాధాన మిచ్చారు. మరల కథకుడు ఈ విధముగా తెలిపాడు: అందుకు వారు ఆ బాలుని చెయ్యి పట్టుకొని వారి తల్లికి అప్పగించారు. అనంతరం యుద్ధ సామాగ్రి పంచి పెట్టే వ్యక్తి అబ్దుల్లాహ్ బిన్ ఖైస్ వద్దకు వెళ్ళి అతనికి ఈ సంఘటన మొత్తము తెలిపెను. వారు అబూ అయ్యూబ్‌ను పిలిపించి, మీరు ఇలా ఎందుకు చేశారు? అని వారిని అడుగగా, తల్లిని బిడ్డను విడదీసిన వ్యక్తి సమీపులను అల్లాహ్ తఆలా ప్రళయ దినమున విడదీయును అని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించు చుండగా నేను విన్నాను అని సమాధానం ఇచ్చారు. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 7, పుట 764, అబూ అయ్యూబ్ అన్సారి, హదీస్ సంఖ్య 23895, ఆలముల్ కుతుబు బెహ్‌రూత్ 1998).

బిడ్డలను తల్లి నుండి దూరము చేసేవారికి కూడ ఇందులో సందేశమున్నది. ఇస్లాంను విమర్శించే వారు తాము స్వయంగా ఏమి చేస్తున్నారో చూసుకోండి. ఇస్లాం ఇంత వరకు దృష్టి సారించినది. కొద్ది రోజుల క్రితం అమెరికా గురించి వార్తలు అందినవి. అక్కడికి వచ్చినటువంటి ఇమిగ్రేట్స్ అనగా వలసదారులను వారు విడి విడిగా వుంచారు. తల్లులను, పిల్లలను విడి విడిగా వుంచారు. కొందరు పిల్లలు కొంత కాలము తర్వాత తమ తల్లులను గుర్తు కూడ పట్టలేదు. తల్లులను పిల్లలను విడదీయకూడదని, ఇలా ఒకరిని బాధకు గురి చేయకూడదని ఇస్లాం సూచిస్తుంది.

హజ్రత్ మర్సద్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇట్లు ఉల్లేఖించారు. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి జిహాద్ కొరకు మా వద్దకు వచ్చినప్పుడు ఆ రోజులలో ఉఖ్బా బిన్ ఆమిర్ ఈజిప్టుకు గవర్నర్‌గా కొనసాగుచున్నారు. వారు మగ్రిబ్ నమాజు కొరకు ఆలస్యము చేయగా, హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి వారి వద్దకు వెళ్ళి నమాజ్‌ను ఇంత ఆలస్యముగా సల్పుతారా? అని అడుగగా, మేము పనిలో నిమగ్నమై ఉన్నామని హజ్రత్ అఖ్బా సమాధాన మిచ్చెను. అందుకు హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి " అల్లాహ్ ప్రమాణముగా! మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆలస్యం చేసినట్లు మీరు చూశారని ప్రజలు భావించకూడదనే ఉద్దేశముతో మాత్రమే నేను ఇలా అడిగాను అని సమాధానం ఇచ్చారు. ఆపై వారితో మగ్రిబ్ నమాజును ఆలస్యముగా సలుపనంత వరకు నా సమాజం లాభాదాయకముగా లేదా స్వాభావికముపై ఉండును అని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా మీరు వినలేదా? అని ప్రశ్నించారు.నక్షత్రములు కనిపించునంత ఆలస్యం చేయకూడదు. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 7, పుట 773, హదీస్ 23931, ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998) అనగా మగ్రిబ్ నమాజ్ ఆరంభ ఘడియలో చదవాలి.

అబూ వాసిల్ ఇలా తెలిపారు: నేను హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజిను కలిసినాను. వారు నాతో కరచాలనం చేశారు. ఆ సమయంలో నా గోర్లు పొడుగ్గా ఉండడంను వారు చూశారు. అప్పుడు వారు " మీలో ఒకడు ఆకాశ వార్తల గురించి మాట్లాడుతాడు కాని అతడు పక్షుల వలె తమ గోర్లను పెంచుతాడు. వాటిలో మలినము, దుమ్ము ధూళి చేరిపోతుంది అని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను "అని వారు నాతో అన్నారు. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 7, పుట 775, అబూ అయ్యూబ్ అన్సారి రజి హదీస్ సంఖ్య 23938, ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998).

అనగా మీరు విజ్ఞానము గురించి పెద్ద పెద్ద విషయములు అడుగుతారు. గొప్పగా చెప్పుకుంటారు. కాని మీ పరిస్థితిని చూసినచో మీ గోర్లు చాలా పొడుగ్గా వున్నాయి. వాటిలో మలినము చేరుతుంది. కావున గోర్లను కత్తిరించుకోగలరు. ఇది కూడ ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్‌కు చెందిన కథనమే.

హజ్రత్ అబూ అయ్యూబ్ ఎంతటి ప్రాధాన్యత, ప్రతిభ కలిగి ఉండే వారనగా అనుచరులు స్వయంగా వారిని సమస్యలు అడిగి తెలుసుకునేవారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో శిక్షణ పొందినటువంటి హజ్రత్ ఇబ్నె అబ్బాస్, ఇబ్నె బరా బిన్ ఉమర్, బరా బిన్ ఆజిబ్, అనస్ బిన్ మాలిక్, అబూ ఉమామ, జైద్ బిన్ ఖాలిద్ జహ్నీ, మిఖ్దామ్ బిన్ మఅది కరిబ్, జాబిర్ బిన్ సమ్‌రహ్, అబ్దుల్లాహ్ బిన్ యజీద్ ఖత్మీ మొదలగు వారు

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

హజ్రత్ అబూ అయ్యూబ్‌తో లబ్ధి పొందకుండా వుండలేక పోయేవారు. తాబయీన్‌లో సయీద్ బిన్ ముసయ్యిబ్, ఉర్వహ్ బిన్ జుబైర్, సాలిమ్ బిన్ అబ్దుల్లాహ్, అతా బిన్ యసార్, అతా బిన్ యజీద్ లైసీ, అబూ సల్మా, అబ్దుర్రహ్మాన్ బిన్ అబీ లైలా వంటి గొప్ప స్థాయి కలిగిన వారు సైతం హజ్రత్ అబూ అయ్యూబ్ అభిమానులలో పరిగణించబడేవారు. (సీరతుస్సహాబ, సంపుటి 3, భాగం 1, పుట 115, దారుల్ ఇషాఅత్ కరాచి 2004).

హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి ఇట్లు ఉల్లేఖించారు. తాను ముఆవియా హయాంలో జిహాద్ కొరకు బయలు దేరారు. మరల వారిట్లు తెలిపారు. కాని నేను అనారోగ్యమునకు గురైనాను. వ్యాధి ముదిరినది. కావున నేను నా సహచరులతో ఇంట్లంటిని. నేను మరణించినచో మీరు నన్ను ఎత్తుకొని మీరు శత్రువులతో పోరాడుతున్నప్పుడు నన్ను మీ పాదాల వద్ద సమాధి చేయండి. నేను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో విన్నటువంటి ఒక హదీసును మీకు తెలుపుతాను. నా మరణము సమీపించనిచో నేను మీకు చెప్పేవాడిని కాదు. అల్లాహ్‌కు సమానంగా ఎవరిని భాగస్వామి చేయని స్థితిలో మరణించిన వ్యక్తి స్వర్గములో ప్రవేశించును.

మరొక కథనములో ఇట్లు గలదు. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి మరణించే సమయము సమీపించినప్పుడు వారిట్లనిరి. నేను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో విన్నటువంటి ఒక విషయమును దాచి పెట్టితిని. వారిట్లనిరి. మీరు పాపములు చేయనిచో అల్లాహ్ తఆలా మరొక జాతిని పుట్టించేవాడు. అప్పుడు వారు పాపములు చేయుదురు. అనంతరం అల్లాహ్ వారిని క్షమించును. అల్లాహ్ తఆలా తన దయ, క్షమాగుణమును ఇంతగా పట్టించుకొనును.

కథకులు ముహమ్మద్ ఇట్లు వెల్లడించిరి. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి బదర్ యుద్ధములో పాల్గొన్నారు. ఏక కాలములో రెండు యుద్ధములు జరుగుతున్న సమయంలో కాకుండా వారు ముస్లిములు పోరాడిన ఏ యుద్ధములో వెనుకంజ వేయలేదు. అనగా ఏక కాలములో రెండు వేర్వేరు యుద్ధములు జరుగుతున్నచో వారు వాటిలోని ఒక యుద్ధములో తప్పక పాల్గొనేవారు. ఒక సంవత్సరము మాత్రమే వారు యుద్ధములలో పాల్గొనలేదు. ఎందుకనగా ఒక నవయువకుడు సైన్యాధ్యక్షునిగా నియమించబడెను. కావున వారు ఆ సంవత్సరము పాల్గొన లేదు. ఆ సంవత్సరము తర్వాత వారు బాధ పడేవారు. ఇట్లనేవారు. నాపై ఎవరు నియమించబడ్డారో నాకేం అవసరం. నాపై ఎవరు నియమించబడ్డారో నాకేం అవసరం. మూడు సార్లు వారిట్లనిరి. ఏ యువకుని అధ్యక్షత ఇందులో ప్రస్తావించబడిందో అతడు అబ్దుల్ మలిక్ బిన్ మర్వాన్ అని చెప్పుకుంటారు. కథకుడు మరల ఇట్లు తెలిపెను. అనంతరం హజ్రత్ అబూ అయ్యూబ్ వ్యాధికి గురైనారు. యజీద్ బిన్ ముఆవియా సైన్యాధ్యక్షునిగా కొనసాగెను. అతడు వారిని పరామర్శించుటకు వచ్చెను. మీకు ఏదైనా అవసరమున్నచో చెప్పండి అని అతడు అడిగెను. నాకున్న అవసరమేమనగా నేను చనిపోయినప్పుడు నన్ను ఏదేని స్వారిపై ఎక్కించి వీలైనంత వరకు శత్రువు దేశములోనికి తీసుకెళ్ళి, అక్కడే సమాధి చేయండి. ఇంకా ముందుకు వెళ్ళలేని స్థితి ఏర్పడినచో ఆ ప్రాంతంలోనే సమాధి చేయండి. అనంతరం మీరు తిరిగి వచ్చేయండి. హజ్రత్ అయ్యూబ్ మృతి చెందినప్పుడు అతడు వారిని ఒక స్వారిపై మోసుకొని సాధ్యమైనంత వరకు శత్రువు దేశములోనికి తీసుకెళ్ళి, అక్కడే సమాధి చేసి తిరిగి వచ్చెను.

కథకుడు ఇట్లు తెలిపెను. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి ఇట్లనేవారు. అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. اِنۡفِرُوۡا خِفَافًا وَّ ثِقَالًا (తౌబహ్: 41) అనగా తేలికగా కూడ (నిరాయుధులై) బరువు మోయుచు కూడ (ఆయుధాలు ధరించి) బయలు దేరుడు.

اِنۡفِرُوۡا خِفَافًا وَّ ثِقَالًا నేను తనను తాను తేలికగా, బరువుగా కూడ పొందుతున్నాను. ఒక కథనములో ఇట్లు ప్రస్తావించబడెను. మక్కా నివాసులలోని ఒకరు ఇట్లు తెలిపిరి. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి వద్దకు యజీద్ బిన్ ముఆవియహ్ వచ్చినప్పుడు వారు అతనితో ఇట్లన్నారు. ప్రజలకు నా సలాం తెలుపండి. వారికి సాధ్యమైనంత దూరము వరకు నన్ను తీసుకెళ్లవలెనని తెలుపండి. కావున హజ్రత్ అబూ అయ్యూబ్ వారికి చెప్పిన విషయములన్నిటిని యజీద్ ప్రజలకు తెలిపారు. ప్రజలు విశ్వసించి వారి పార్థివ దేహమును సాధ్యమైనంత వరకు తీసుకెళ్ళారు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తర్వాత కూడ హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి రజి జిహాద్‌లో పాల్గొంటూనే ఉండేవారు. తుదకు వారు ఖుస్తన్‌తునియాలో మృతి చెందారు. ఒక కథనములో ఇట్లు గలదు. హిజ్రి 52వ సం॥లో యజీద్ బిన్ ముఆవియహ్ తన తండ్రి అమీరే ముఆవియహ్ ఖిలాఫత్ కాలంలో ఖుస్తున్‌తునియా యుద్ధము చేశాడు. అదే సంవత్సరములో హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి మృతి చెందారు. యజీద్ బిన్ ముఆవియహ్ వారి అంత్యక్రియ ప్రార్థన చదివించాడు. వారి సమాధి రోమ్‌లో ఖుస్తున్‌తునియా కోటకు సమీపములో వున్నది. కథకుడు ఇట్లు తెలిపెను. రోములు వారి సమాధిని రక్షిస్తు, దాని మరమ్మతులు చేస్తుంటారు. కరువు కాలములో వారు ఆ సమాధి ద్వారా వర్షమును యాచిస్తారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 369-370, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)(అల్ అసాబ సంపుటి 2, పుట 201, హజ్రత్ ఖాలిద్ బిన్ జైద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995) (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 7, పుట 768, అబూ అయ్యూబ్ అన్సారి, హదీస్ 23912, ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998).

మరో కథనము ప్రకారము అమీర్ ముఆవియహ్ కాలములో యజీద్ నాయకత్వములో రోమ్ ప్రభుత్వమునకు విరుద్ధముగా జరిగిన యుద్ధములో హజ్రత్ అబూ అయ్యూబ్ రజి పాల్గొన్నట్లు గలదు. అప్పుడు ఖుస్తన్‌తునియా నగర సమీపములో హిజ్రి 50 లేదా 51వ సంవత్సరములో మృతి చెంది, అక్కడే సమాధి చేయబడ్డారు. ఒక కథనము మేరకు యజీద్ అశ్వరోహణులకు ఆదేశించినందున వారు హజ్రత్ అబూ అయ్యూబ్ రజి సమాధిపై అశ్వములను అటు ఇటు పరుగెత్తించారు. తద్వారా వారి సమాధి గుర్తు పట్టకుండా అయిపోయినది. మరొక కథనములో ఇట్లు కూడ గలదు. ఏ రాత్రి హజ్రత్ అబూ అయ్యూబ్ సమాధి చేయబడ్డారో మరుసటి ఉదయం మీరు రాత్రి ఏమి చేశారని ముస్లిములను రోములు ప్రశ్నించగా, అందుకు ముస్లిములు వారికి " హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి అయిన వీరు మా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప అనుచరులలో ఒకరు. ఇస్లాం స్వీకరించుటలో వారు అందరికంటే ముందు వరుసలో ఉన్నారు. మీరు చూసినట్లు మేము వారిని సమాధి చేశాము. అల్లాహ్ ప్రమాణముగా! సమాధి త్రవ్వబడినచో అరబ్ ప్రభుత్వము మా వద్ద వున్నంత వరకు మీ శంకం వూదబడదు" అని సమాధానం ఇచ్చారు. ముజాహిద్ ఇట్లు తెలిపిరి. వారు కరువు కాటకాలతో ఇబ్బంది పడుతున్నప్పుడు వారి సమాధి నుండి కొంత మట్టిని తొలగించేవారు. తద్వారా వర్షము కురిసేది. (ఉసదుల్ ఘాబా సంపుటి 6, పుట 201, హజ్రత్ ఖాలిద్ బిన్ జైద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2003)

ఈ ఆచారము అక్కడ కొనసాతుంది. ఎంత వరకు నిజమో అల్లాహ్‌కే తెలుసు. ఖుస్తున్‌తునియా యుద్ధములో హిజ్రి 51 లేదా 52వ సంవత్సరములో హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి మృతి చెందారు. చివరి విషయము అనగా 52ను చాలా మంది తెలిపారు. (అల్ అసాబ సంపుటి 2, పుట 201, హజ్రత్ ఖాలిద్ బిన్ జైద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)

హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి తుర్కీ నగరము ఇస్తంబూల్‌లో వుంది. సమాధి ఒక వరండాలో వుంది. దానిని రాగి జాలీల తలుపులతో పై వరకు లేపినారు. తుర్కీ ప్రజలలో చాలా మంది మనశ్శాంతి కొరకు ఇక్కడికి వస్తుంటారు. (తబర్రుకాతే సహాబ కా తస్వీరీ ఆల్బం, అర్సలాన్ బిన్ అఖ్తర్ 35,50 ప్రచురణ అర్సలాన్ కరాచి 2011).

నేటితో బద్రి అనుచరుల ప్రస్తావన ముగిసినది. కాని ఇకముందు నలుగురు ఖలీఫాల ప్రస్తావన చేయుదును. ఇన్ షా అల్లాహ్. గతములో సంక్షిప్తంగా కొందరి ప్రస్తావన జరిగినది. ఇప్పుడు వివరంగా తెలుపుతాను. ఇంకా కొందరి అనుచరుల ప్రస్తావన చాలా సంక్షిప్తంగా చేయబడెను. వారి గురించి సైతం మరికొంత సమాచారము లభించినచో ప్రస్తావింతును. మొత్తం రచించినప్పుడు ఆ భాగములో ఆయా అనుచరులతో కలిపి వేయబడును. అయినను అటువంటి అనుచరులు చాలా తక్కువగానే వున్నారు.

ఇప్పుడు నేను కొందరు మృతుల గురించి ప్రస్తావించదలచితిని. వీరు కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. నమాజుల తర్వాత వీరి జనాజ నమాజ్ కూడ చదివిస్తాను. మొదటిది గౌ॥ అబ్దుల్ హై మండల్ ముఅల్లిమ్ సిల్సిలహ్ ఇండియా గారిది. 25 సెప్టెంబర్ 2020 తేదీన గుండె నొప్పి వలన 53 సం॥ల వయసులో మృతి చెందారు. اِنَّا لِلّٰہِ وَاِنَّاۤ اِلَیۡہِ رٰجِعُوۡنَ మృతులు 1999 సం॥లో పరిశోధించి అహ్మదియ్యా జమాఅత్‌లో చేరారు. 2003వ సం॥లో జామిఅతుల్ ముబష్షిరీన్ నుండి చదువు పూర్తి చేసుకొని మృతి చెందే వరకు ఎంతో శ్రమ, వినయము, కష్టపడి సేవలందించారు. ఈ విధంగా మృతుని సేవల కాలము 17 సం॥లు అవుతుంది. మృతులు చాలా వినమ్రులు, విధేయులు, నమాజులను క్రమం తప్పకుండా సలుపేవారు, జమాఅత్‌ను ఎంతో గానే అభిమానించే ముఅల్లిమ్‌గా వుండిరి. వీరి వెనుక భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. అల్లాహ్ తఆలా మృతునితో

క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! భార్యా పిల్లలకు మనశ్శాంతి ప్రసాదించుగాక!

మరో జనాజ గౌ॥ సిరాజుల్ ఇస్లాం ముఅల్లిమ్ సిల్సిలహ్ జిల్లా ముర్షిదాబాద్, బంగాల్ గారిది. 14 అక్టోబర్ 2020వ తేదీన 60 సం॥ల వయసులో సహజ మరణము పొందారు. اِنَّا لِلّٰہِ وَاِنَّاۤ اِلَیۡہِ رٰجِعُوۡنَ ఈ ముఅల్లిమ్ గారు 2002వ సం॥లో జామిఅతుల్ ముబష్షిరీన్ ఖాదియాన్‌లో ముఅల్లిమీన్ల ఆరు నెలల శిక్షణ పొందిరి. అనంతరం 2020వ సం॥ వరకు తాత్కాలిక బిల్‌ముక్త ముఅల్లిమ్‌గా సేవలందిస్తుండిరి. ఈ విధంగా ముఅల్లిమ్ గారి సేవల కాలము 18 సం॥లు అవుతుంది. మృతులు ఎంతో వినమ్రులు, విధేయులు, నమాజ్, ఉపవాసములను క్రమం తప్పకుండా పాటించేవారు. కష్టపడి పనిచేసే ముఅల్లిమ్. మృతులు తమ వెనుక భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలను వీడారు. ఇద్దరు పెద్ద కుమార్తెల వివాహమైనది. మూడవ కూతురు ఇంకా చదువుకుంటుంది. అల్లాహ్ తఆలా వీరి పట్ల క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక, బంధువులకు సహనము పాటించుటకు, సత్కార్యములను కొనసాగించుటకు అనుగ్రహించుగాక!

మూడవ జనాజ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనుమడు, హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గారి మనుమడు, హజ్రత్ నవాబ్ అమ్తుల్ హఫీజ్ బేడం – హజ్రత్ నవాబ్ అబ్దుల్లాహ్ ఖాన్ గారి కుమారుడు గౌ॥ షాహిద్ అహ్మద్ ఖాన్ పాషా గారిది. 26 అక్టోబర్ తేదీన 85 సం॥ల వయసులో ఆసుపత్రిలో మృతి చెందారు. اِنَّا لِلّٰہِ وَاِنَّاۤ اِلَیۡہِ رٰجِعُوۡنَ అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు వసియ్యత్ చేసి వుండిరి. గౌ॥ షాహిద్ అహ్మద్ ఖాన్ గారు రెండు వివాహములు చేసుకున్నారు. మొదటి వివాహము హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ కుమార్తె అయిన గౌ॥ అమ్తుష్షకూర్ గారితో 1962 సం॥లో అయినది. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) అనారోగ్యము వలన వీరి వివాహ నికాహ్ ఖుత్బా గౌ॥ మౌలానా జలాలుద్దీన్ షంస్ గారు చదివించిరి. మొదటి భార్యతో వీరికి ఐదుగురు పిల్లలున్నారు. అనగా ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. రెండవ వివాహము సమీనా సయీద్ తండ్రి సయీద్ కీ॥ శే॥ గారితో 1977 సం॥లో అయినది. వారితో ఒక కుమారుడు వున్నాడు. అతడు ప్రస్తుతం అమెరికాలో వుంటున్నాడు. వీరు అధికారికంగా జమాఅత్ సేవలు చేయు అనుగ్రహము పొంద లేదు. కాని హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్‌తో కలిసి విదేశాలలో పర్యటించు అనుగ్రహము లభించిదని. వీరి సతీమణి వ్రాశారు. వీరి రెండవ విశిష్టత ఏమిటనగా వీరు పేదలకు చాలా సహాయము చేసేవారు. పేదల కొరకు చాలా ఖర్చు చేసేవారు. అంతేకాక ఒక గృహము కట్టించి ఇచ్చారు. క్రమం తప్పకుండా బీదలకు సహయము చేసేవారు. అల్లాహ్ తఆలా వారి పట్ల క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! జమాఅత్, ఖిలాఫత్‌తో జోడించి వుంచుగాక!

మరో జనాజ గౌ॥ సయ్యద్ మస్‌వూద్ అహ్మద్ షాహ్ షెఫల్డ్, యు.కె గారిది. 8 సెప్టెంబర్ తేదీన గుండె ఆగిపోవడంతో మృతి చెందారు. اِنَّا لِلّٰہِ وَاِنَّاۤ اِلَیۡہِ رٰجِعُوۡنَ వీరి వంశములో వీరి తండ్రి హజ్రత్ సయ్యద్ నాజిమ్ హుసేన్ రజియల్లాహు తఆలా అన్‌హు ద్వారా అహ్మదియ్యత్ వచ్చినది. వారు 1902 సం॥లో 20 సం॥ల వయసులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హస్తమున బైఅత్ చేసిరి. సయ్యద్ మస్‌వూద్ అహ్మద్ షాహ్ గారు 1962 సం॥లో యు.కె.కు వచ్చిన తర్వాత శాశ్వతంగా షెఫల్డ్‌లో నివాసము ఏర్పరచుకున్నారు. షెఫల్డ్‌లో జమాఅత్ ఏర్పడిన తర్వాత వీరి గృహమునే నమాజ్ కేంద్రముగా చేయబడెను. 1970 సం॥ వరకు వీరే సదర్ జమాఅత్‌గా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం 1997 సం॥ నుండి చివరి శ్వాస వరకు ఆతిథ్య కార్యదర్శిగా సేవలందించు అనుగ్రహము పొందారు. మృతులు హాస్య స్వభావము, ఆతిథ్యము, మంచి మనసు, సేవా దృక్పథము కలిగి వుండిరి. పేదల పెన్నిధి, ఎంతో చక్కటి వినమ్రులు, విశ్వసనీయులై యుండిరి. ఖిలాపత్ పట్ల అంతులేని ప్రేమానురగాము కలిగి వుండిరి. వారి కుమార్తె డా॥ ఆయిషా ఇట్లు అభిప్రాయపడిరి. మమ్ములను జమాఅత్, ప్రత్యేకంగా ఖిలాఫత్‌తో ముడిపడివుండాలని ప్రయత్నము చేసేవారు. ఆరు నెలల తర్వాత ఒకసారి ఖలీఫతుల్ మసీహ్‌తో భేటి కావాలని ఆదేశించేవారు. అల్లాహ్ తఆలా వారి కుమార్తె, భార్యకు సహనము, ఓర్పు ప్రసాదించుగాక! వారి అనగా షాహ్ గారి పట్ల క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! వారి సత్కార్యములను వారి కుమార్తె, వారి భార్య కొనసాగించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించు గాక!. (ఆమీన్)


(1వ పేజి తరువాత)

ఒకవేళ మరణం తరువాత ఒక గొప్ప జీవితాన్ని ప్రసాదించాలనే ఉద్దేశమే లేకుండా, కేవలం ఈ ప్రాపంచిక సు:ఖ సంతోషాల కోసమే మానవులను పుట్టించినచో, ఇన్ని సంవత్సరాలు కృషి చేసి ఈ సృష్టిని సృష్టించిన తరువాత నిర్జీవులకు ప్రాణాలు పోసి వారికి మరణపు రుచి చూపించవలసిన అవసరం ఏమున్నది?.

మృతి చెందిన తరువాత సమాధి శిక్షలే లేవని, స్వర్గ నరకముల ను చూసినప్పుడు ఆలోచించుదాములే అని వాదించేవారి అభిప్రాయాలను ఈ సూక్తి ఖండిస్తుంది. ఎందుకనగా, ఈ సూక్తిలో 5 కాలములను గూర్చి తెలుపడం జరిగింది. మొదటిది నిర్జీవ స్థితి కాలము, రెండవది ప్రాపంచిక జీవనపు కాలము, మూడవది శారీరకపరమైన మరణపు కాలము, నాలుగవది మరొక నూతన జీవితమును పొందు కాలము, ఆ తరువాత మానవుడు దేవుని ముందు మరల సజీవముగా నిలబడునట్టి కాలము. అనగా ప్రళయ దినము. మరణము తరువాత పరలోక జీవితము. హయాత్ అనే పదం తరువాత సుమ్మ అనే పదాన్ని జోడించి ఇలైహి తుర్జవూన్ అని తెలుపుటలో గల అర్థమేమనగా, మృత్యువు ఆవహించిన తరువాత వెంటనే ఒక రకమైన జీవితం లభిస్తుంది కాని, ప్రశ్నోత్తరాల కాలమునకు సమయం పడుతుంది. ప్రశ్నోత్తరల కాలము కంటే ముందు లభించునట్టి ఈ జీవితములో మానవుని పట్ల మంచిగా లేదా చెడుగా వ్యవహరించబడును. అలా కానిచో ఆ జీవితానికి అర్థమే ఉండదు. ఒకవేళ మంచి చెడుల వ్యవహారము జరిగినచో దాని ద్వారా తెలియునదేమనగా, ప్రళయ దినము కంటే ముందు ఒక అసంపూర్ణమైన పుణ్యఫలము, ఒక అసంపూర్ణమైన శిక్ష విధించబడును. దీనినే సమాధి శిక్షలు మరియు సత్కార్యాములు అని అంటారు. ఈ విషయం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అహదీస్‌ల ద్వారా కూడ మనకు తెలుస్తుంది. అంతేగాకా పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క మరొక సూక్తి కూడ ఈ శిక్షలను గూర్చి స్పష్టముగా మనకు తెలియజేస్తుంది. అన్నారు యుఅరజూన అలైహా ఘుదువ్వన్ వ అషియ్యన్ వ యైెమ తఖూము స్సాఅత్ అద్‌ఖిలూ ఇలా ఫిర్‌ఔన అషద్దల్ అజాబ్ (మోమిన్:రూకూ 5) అనగా ఫిర్‌ఔన్ జాతిని ఉదయం వేళ మరియు సాయంత్రం వేళ నరకము ముందు నిలబెట్టడం జరుగుతుంది. ప్రళయ దినము రోజున ఫిర్‌ఔన్ జాతికి కఠినమైన శిక్షలు విధించమని ఆదేశించబడును. ఈ సూక్తి ద్వారా తెలియునదేమనగా నరకంలో వేయడానికి ముందు కూడ ఫిర్‌ఔన్ జాతికి శిక్ష విధించబడును. పవిత్ర ఖుర్‌ఆన్ అవతరణ సమయంలో కూడ ఈ శిక్ష విధించబడుచున్నది. (తఫ్సీరే కబీర్, సంపుటి 1, పుట 265, 266, ప్రచురణ ఖాదియాన్ 2010).

---

మరో ముఖ్యమైన విషయమేమనగా ఆ మొదటి ఉదాహరణను కూడ చూపవలసిన అవసరముండెను. అనగా అప్పుడు ధైర్యమును ప్రదర్శించవలసి యుండెను. ఎందుకనగా ఆ కాలములో అది అన్నిటికంటే ప్రియమైన, ఇష్టమైన లక్షణముగా యుండెను. ఇప్పుడు యుద్ధము ఒక కళ రూపమును దాల్చినది. దూరము కూర్చొని కూడ ఒక వ్యక్తి ఫిరంగి, తుపాకి కాల్చవచ్చును. కాని ఆ కాలములో ఖడ్గముల ముందు నిలిచిన వారినే వీరులుగా భావించేవారు. కాని నేటి యుద్ధ కళ పిరికిపందుల వేశమైనది. ఇప్పుడు వీరత్వముతో పనిలేదు. నేడు నూతన యుద్ధ పరికరములు, క్రొత్త ఫిరంగిలు కలిగి యుండి నడిపే యోగ్యత గల వ్యక్తే సఫలమగును. విశ్వాసుల రహస్య వీరత్వమును బహిరంగపరచుటయే ఆ యుద్ధముల లక్ష్యముండెను. అల్లాహ్ కోరినట్లు దానిని ఎంతో ఉత్తమముగా బహిర్గతపరచెను. ఇప్పుడు దాని అవసరము లేదు. ఎందుకనగా ఇప్పుడు యుద్ధము కళ, మోసము, కుట్రగా మారినది.



(12వ పేజి తరువాత).

మొరోతానియ దేశానికి చెందిన మన అహ్మదీయ మిత్రులు ప్రస్తుతం హెంగ్రీలోనే ఉంటున్నారు. కావున వారు కూడ ఈ హెంగ్రీ బృందంతో కలసి వచ్చారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలిపారు: నేను హెంగ్రీకి ఒక విద్యార్థిగా వచ్చాను. అక్కడే స్థిరపడిపోయాను. అన్నింటికన్న ఎక్కువగా నాకు మనశ్శాంతిని చేకూర్చు విషయమేమనగా నేను అహ్మదియ్య జమాఅత్ సభ్యుడను. అహ్మదీయుడిని కావడం నిజముగా నా అదృష్టం. ఎంతో ఉన్నతవమైన స్థానంలో ఉన్నాము. హుజూర్ అన్వర్‌ను చూడడం , హుజూర్ అన్వర్‌తో ముచ్చడించడం నిజంగా మేము ఎంతో అదృష్టవంతులం.

హెంగ్రీ నుండి వచ్చిన బృందంలో ఇస్మాయీల్ గారు అనే మరొక మిత్రుడు ఉన్నాడు. వాస్తవానికి వీరు బుకీనా ఫాసూకు చెందిన వారు కాని , హెంగ్రీలో నివాసం ఉంటున్నారు. కొంత కాలం క్రితమే వీరు బైఅత్ చేసి అహ్మదియ్య జమాఅత్‌లో చేరినారు. కాని సంప్రదింపుల నుండి దూరముగా ఉండే వారు. కాని కొంత మంది మిత్రుల ద్వారా వారిని సంప్రదించి వారిని జల్సాకు ఆహ్వానించడం జరిగింది. ఫలితముగా వారు తమ పిల్లలు మరియు అత్తగారితో కలసి జల్సాలో పాల్గొన్నారు. వీరు హెంగ్రీ మహిళను వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కూతుళ్ళు. కూతుళ్ళను ఇలా ఒంటరిగా ఇస్లామీయ సమావేశాలకు పంపించడం వారి భార్యకు ఇష్టం లేకుండెను. అందుకు ఆ మహిళ తన తల్లిని పిల్లలతో పాటు పంపించారు. కావున వారు కూడ జల్సాలో పాల్గొన్నారు.

ఇస్మాయీల్ గారు తమ భేటిలో ఈ విధముగా తెలిపారు: అల్లాహ్ తాలా కృప వలన మరల నేను ఈ స్వచ్ఛమైన జమాఅత్‌తో అనుబంధాన్ని ఏర్పరుచుకున్నాను. ప్రాపంచిక మలినాల నుండి ఇతర ముస్లిం వర్గాల తగాదల నుండి నేను సురక్షితముగా ఉన్నాను.

హెంగ్రీ ముబల్లిఘ్ గారు ఈ విధముగా తెల్పినారు: పిల్లల అమ్మమ్మ అయినా మారోమి బార్ బాలా గారికి మార్గ మధ్యలో ఒకే జమాఅత్- ఒకే నాయకత్వం పై తయారు చేసిన డ్యాకుమెంట్రిని చూపించాము. ఆ డ్యాకుమెంట్రి వారిపై చాలా ప్రభావాన్ని చూపింది. జల్సా ప్రాంగణం చేరుకోవడానికి ముందే తన తలను కప్పుకోవడానికి ఏం తెచ్చుకోలేదని బాధపడ సాగింది. తోడు ఉన్న తోటి మహిళలను స్కార్ఫ్ అడుగగా, వారు ఆమేకు ఇచ్చారు. దానిని వారు జల్సాలో మరియు హుజూర్ అన్వర్‌తో భేటి అయిన సందర్భములో తలపై కప్పుకున్నారు.

హుజూర్ అన్వర్‌తో భేటి అయిన సందర్భములో వారు ఒకింత ఉద్వేగానికి లోనై ఏమి మాట్లాడలేక పోయారు. ఎంతో శాంతియుత, సామరస్యమైన వాతవరణంలో జరుగుచున్న జల్సాను చూసి దేవునికి చాలా కృతజ్ఞతలు తెలిపారు. మరల వారు ఇలా తెలిపారు: ఇక్కడికి రావడం వలన నాకు పరిచయమైన ఈ జమాఅత్‌తోనే జీవితాంతం ఉండాలని మనస్సు కోరుకుటుంది.

హెంగ్రీ నుండి వచ్చిన బృంద సభ్యులతో భేటి 7 గంటల 30 నిమిషాల వరకు కొనసాగింది. చివరిలో బృంద సభ్యులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో ఫోటో దిగారు. హుజూర్ అన్వర్ బృంద సభ్యులలో పెద్దవారికి పెన్నులు మరియు పిల్లలకు చాక్లెట్స్ పంచి పెట్టారు.

లటావియా నుండి వచ్చిన బృంద సభ్యులతో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ భేటి:

వారి తరువాత లటావియా నుండి వచ్చిన అతిథులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్‌ను కలుసుకోను భాగ్యమును పొందారు.

లటావియా నుండి గౌ॥ వాల్డిస్ స్టేనిన్స్ గారు తన శ్రీమతితో కలసి జల్సాలో పాల్గొన్నారు. వీరు దేశ ప్రధాన మంత్రిగా మూడు సార్లు పోటి చేశారు. వారికి ఉన్నటు వంటి విద్య విజ్ఞానం మరియు వారు దేశానికి చేసిన సేవలను గుర్తించి వారిని గౌరవ వందనంతో సత్కరించారు కూడ. వీరు లటావియా దేశ కన్సర్‌వాటివ్ పార్టీకి చేర్మన్‌గా కూడ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

వీరు సుమారు ఒక సంవత్సరం నుండి జమాఅత్ సభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నారు. వీరికి గత 45 రోజుల క్రితం హుజూర్ అన్వర్ గారి ప్రసంగాల సంఘటిత పుస్తకంతో పాటు ఇతర జమాఅత్ పుస్తకాలను, లిటరెచర్స్‌ను బహుకరించినప్పుడు వారికి జమాఅత్‌గురించి అవగాహన ఏర్పడింది. వారు ఆ పుస్తకాలను చాలా త్వరగా పఠనం చేశారు. ఆపై స్వచ్ఛమైన ఇస్లాం సందేశం నేడు నాకు అందినది, ఇస్లాం బోధనలను చదివి నేను చాలా ప్రభావితుడిని అయ్యాను అని తమ అభిప్రాయమును వెల్లడించారు.

మరల వారు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో జల్సా ఏర్పాట్లన్నియు చాలా చక్కగా ఉన్నాయని, ప్రజలు ఎంతో అభిమానంతో కలిసారని, పరస్పరం సోదరభావంతో వ్యవహరించడను వంటి దృశ్యాలు కనిపించాయని తెలిపారు. అంతేగాకా ఇంత పెద్ద సంఖ్యలో జనాబా ఏకమైనప్పటికి ఎక్కడ కూడ పోలీసులు కనిపించకపోవడం ఆశ్చర్యమేసిందని, పన్నులన్ని ఒక పద్ధతి ప్రకారంగా కొనసాగుతున్నాయని, ఇలాంటి దృశ్యాలను తాను ఎక్కడ చూడలేదని తాను ఈ దృశ్యాలను చూసి ఆశ్చర్యపోతున్నారని తెలిపారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా తెలిపారు: వాస్తవానికి మనం అందరం మానవులం. కావున మనం పరస్పర విభేదాలను ప్రక్కన పెట్టి మానవజాతి మనుగడకు కృషిచేయవలెను. వివిధ మతాల మధ్యలో ఉన్నటు వంటి అందరికి ఆమోదయోగ్యమైన బోధనలపై అందరు ఏకం కావాలి.

అందుకు వారు " ప్రస్తుతం మా దేశం చాలా అప్పుల లోబిలో కూరుకపోయింది, దేశ ఆర్థిక వ్యవస్థ కూడ చాలా చిన్నాభిన్నమైనది, ఫలితముగా మేము సామంత ప్రజలుగా మారిపోయాము" అని విన్నవించుకున్నారు.

అందుకు సమాధానముగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు వారితో ఇలా అన్నారు: ఆర్థిక వ్యవస్థ పురోగతి కొరకు మీరు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి " దా ఎకానమిక్ సిస్టమ్ ఆఫ్ ఇస్లాం" అనే పుస్తకాన్ని చదవండి, అదే విధముగా " ఇస్లామ్స్ రెస్పాన్స్ టూ కంటెంపరరీ ఇస్యూ " అనే పుస్తకాన్ని కూడ చదవండి అని సూచించారు.

మరల వారు హుజూర్ అన్వర్‌తో ఇలా విన్నవించుకున్నారు: "యూరప్ యూనియన్స్ వివిధ దేశల అభివృద్ధి కొరకు ప్రయత్నిస్తున్నారు గాని మా లటావియాదేశానికి ఎలాంటి సహాయ సహకారములు అందించడం లేదు. సోవియట్ యూనియన్స్‌తో మేము ఉన్నప్పుడు వారు మాకు అన్ని రకాల సదుపాయాలు కల్పించేవారు. దేశాన్ని అభివృద్ధి చేయుటకు కృషి చేశారు, కాని యూరప్ యూనియన్స్‌లో చేరినప్పటి నుండి మాకు ఎలాంటి సహాయ సహకారములు అందడం లేదు, పైగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదు. " (తదుపరి సంచికలో )

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 07 JAN 2021 Issue No. 01.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

**సయ్యుదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి జర్మన్ పర్యటణలు: (మే, జూన్ 2015).**

(జూన్ 8, 2015 సోమవారము )

హెంగ్రి నుండి వచ్చిన బృంద సభ్యులతో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా భేటి.

తరువాత 7గంటల 15 నిమిషాలకు హెంగ్రీ నుండి వచ్చినటు వంటి సభ్యులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్‌ను కలుసుకొను భాగ్యమును పొందారు.

హెంగ్రీ నుండి మొత్తం 21 సభ్యులతో కూడిన ఒక బృందం వచ్చినది. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గరు బృంద సభ్యుల స్థితిగతులను గూర్చి అడిగి తెలుసుకున్నారు.

హెంగ్రీకి చెందిన ఒక మిత్రుడు మేజి లాస్‌జలో గారు జల్సా సాలానాలో పాల్గొన్నారు. వారు పోలీస్ శాఖలోని వివిధ స్థాయిలో సేవలందించారు. ప్రస్తుతం వారు హెంగ్రీకి చెందిన ఒక విప్లవాత్మక ప్రదాని పేరున ఒక సంస్థను ఏర్పాటు చేశారు. ఆ సంస్థ ద్వారా వారు మానవ సేవా కార్యాక్రమాలు చేస్తున్నారు. వారు క్రైస్తవులు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించారు:

చిన్నలు పెద్దలు ప్రతి ఒక్కరు మరొకరికి సలాంలు తెల్పుచున్నారు. ప్రేమాభిమానాలతో కలుస్తున్నారు. నాకు వారి భాషలు అర్థం కాలేదు, కాని వారి ముఖ హవాభావాలను చూసినచో వారు పరస్పరం ప్రేమానురాగాలను పంచుకుంటున్నారని అర్థమైంది. నేను అనేక దేశాలను పర్యటించారు. కాని తూర్పు నుండి పడమర వరకు ప్రయాణించిన కూడ ఇలాంటి అందమైన దృశ్యాన్ని ఎక్కడ చూడలేదు. నాపై ఈ జల్సా ఒక విచిత్రమైన ప్రభావాన్ని చూపింది. నిశ్చయముగా నేను నా పరిచయస్థులకు, మిత్రులకు అహ్మదీయుల ఈ వార్షిక జల్సాను గూర్చి తెలియజేస్తాను.

ఖలీఫతుల్ మసీహ్‌తో భేటి అయిన తరువాత వారు ఇలా తెలిపారు: నేను ఖలీఫ వద్ద కూర్చున్నంత సేపు వారి నుండి కాంతి కిరణాలు వెలువడుతూ నాలో ప్రవేశిస్తున్న అనుభూతిని పొందాను. అదే విధముగా ఖలీఫతుల్ మసీహ్ జల్సా ప్రంగణంలో ప్రసంగిస్తున్న సమయంలో కూడ హుజూర్ అన్వర్ కన్నులలో నుండి ఆ కాంతి కిరణాలు ప్రజలందరిపై పడుతున్న మరియు ప్రజలందరు ఖలీఫా ఆధీనంలో ఉన్న అనుభూతిని పొందాను.

మరల వారు ఇలా తెల్పినారు: ఇంత పెద్ద సంఖ్యలో ఇంత పటిష్టమైన విధానంతో నిర్వహించడం జల్సా చరిత్రలోనేఒక అద్భుత ఘట్టం, వర్ణణాతీతం.

హెంగ్రీ నుండి వచ్చిన ఒక క్రైస్తవ ఫాద్రి గాబర్ తామస్ గారు కూడ జల్సాలో పాల్గొన్నారు. వీరు గత సంవత్సరం కూడ జల్సాలో పాల్గొన్నారు. ఈ సంవత్సరము స్వయముగా వారే ఫోన్ చేసి ఈ సంవత్సరము మీ జల్సాలో నేను పాల్గొన వచ్చునా అని అడిగారు. మొత్తానికి వారు హుజూర్ అన్వర్‌ను కలిసినప్పుడు హుజూర్ అన్వర్ వారితో మీరు గడిచిన సంవత్సరము కూడ జల్సాలో పాల్గొన్నారు కదా! అని అడుగగా వారు చాలా ఆశ్చర్యపోయారు. ఆపై ఇలా అన్నారు. కొన్ని లక్షల మంది హుజూర్ అన్వర్‌ను కలుస్తుంటారు. అయినా కూడ వారు ఇంత మందిని ఎలా గుర్తుపెట్టుకుంటున్నారు అని ఆశ్చర్యాన్ని వెల్లడించారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించారు: మీ జల్సాలో నేను పాల్గొని నాలో ఉన్న విశ్వాసాన్ని తాజా చేసుకుంటున్నాను. మీరు ఎంతో ధైర్యముగా ప్రపంచంలో మత సామరస్యత కోసం, శాంతి స్థాపన కోసం అహర్నిశలు కృషి చేయుచున్నారు. మరల వారు ఇలా అన్నారు: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు నిన్న ఇచ్చి ఆంగ్ల ప్రసంగం మానవజాతి నశించకుండా కాపాడడమే గాకుండా మానవ శక్తులను కూడ కూడగట్టుటకు దోహద పడును.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా అన్నారు: మేము ప్రపంచమంతటా మానవ శక్తులను కూడగట్టుటకు ప్రయత్నిస్తున్నాము. మానవ శక్తులు ఏకమైనప్పుడే ప్రపంచంలో శాంతి సామరస్యములు, సోదరభావం ఏర్పడుతాయి. ప్రపంచము కూడ శాంతియుతముగా ఉంటుంది.

ఒక మహిళ ఒక నెల క్రితమే బైఅత్ చేసి అహ్మదీయ్యత్‌ను స్వీకరించారు. వారు కూడ జల్సాలో పాల్గొనుటకు వచ్చారు. వారు తమను గూర్చి పరిచయం చేసుకుంటూ ఇలా అన్నారు: నేను స్కూల్ టీచర్‌గా పని చేస్తూనే ప్రస్తుతం ఆర్గానిక్ కెమిస్ట్రిలో పి ఎచ్ డి చేస్తున్నాను. అందుకు హుజూర్ అన్వర్ గారు అల్లాహ్ తాలా మీకు శుభములు కల్గించుగాకా! మీ ఆకాంక్షలు నెరవేర్చు గాకా! అని దుఆ చేశారు.

హెంగ్రి బృందంలో ఒక అఫ్గాని సభ్యుడు అహ్మదీయేతరుడైన ముహమ్మద్ అజ్మల్ గారు కూడ పాల్గొన్నారు. వారికి కొన్ని రోజుల క్రితమే అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి తెలిసింది. వారు జల్సాలో పాల్గొన్న తరువాత తమ అభిప్రాయమును ఈ విధముగా తెలిపారు: మీ జమాఅత్‌లో నాకు ముస్లిమేతర నడవడిక ఎక్కడ కూడ కనిపించలేదు. మీరు ప్రపంచానికి అందిస్తున్న ఇస్లాం చాలా ప్రియమైన ఇస్లాం ధర్మము. మీపై పాకిస్తాన్ మరియు ఇతర ముస్లిం దేశాలు అనవసరముగా దౌర్జన్యము చేస్తున్నాయి. నలువైపుల ప్రేమాభిమానాలను, సోదరభావాలను వ్యాపింప జేస్తున్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్‌ను కూడ పంపుచున్నారు. స్వచ్ఛమైన ఇస్లాం ధర్మమును మీరే నేర్పుచున్నారు.

హెంగ్రీ బృందములోనే యూద మతానికి చెందిన గాబుర్ పీటర్ గారు కూడ ఉన్నారు. వారు విద్యా శాఖలో పనిచేస్తున్నారు. వారు తమ అభ్రిపాయాలను ఈ విధముగా తెలిపారు: నేను జల్సాలో పాల్గొని నిజమైన ఇస్లాం బోధనలను విన్నాను. ఈ రోజు నా జీవితంలోనే ఒక ప్రత్యేకమైన రోజు. అహ్మదియ్యా జమాఅత్ సభ్యులు అన్ని మతాల వారితో మాట్లాడుతుంటారు. అన్ని కులాల వారితో కలసి పని చేయుటకు ముందుకు వస్తుంది.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా అన్నారు: మనం అందరం మన మతాలన్నింటిని కలిపే విషయాలపై ఏకమవుదాం, అందరం కలసి మానవజాతిని గౌరవించుదాం, ఒకరం మరొకరిని గౌరవించుకుందాం.

వీరిని గూర్చి హెంగ్రీకి చెందిన ముబల్లిఘ్ గారు ఈ విధముగా తెలిపారు: వీరు జల్సాలో పాల్గొనుటకు ముందు యూద మతం ఆధారముగా ఇస్లాం ధర్మమును గూర్చి వీరితో చర్చించినప్పుడు వీరు ఆవేశానికి లోనై వితండ వాదం చేసేవారు. కాని హుజూర్ అన్వర్‌ను కలిసిన తరువాత మీరందరు అందరి ప్రేమించు – ఎవ్వరిని ద్వేషించకు అనే నినాదాన్ని కేవలం విశ్వసించడమే గాకుండా ఈ నినాదంను అనుగుణముగా ఆచరిస్తుండడంను నేను చూస్తున్నాను. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ను కలిసిన తరువాత వారు వింత వాదం చేయడాన్నే వదిలి వేశారు. జల్సాకు ఆహ్వానించినందుకు వారు చాలా సార్లు కృతజ్ఞతలు తెలిపారు. అంతేగాకుండా హెంగ్రీలో జమాఅత్‌కు ఎలాంటి సహాయం కావాలన్న తాను అందించుటకు సిద్ధముగా ఉన్నానని కూడ తెలిపారు. (11వ పేజిలో చదువుము).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz